

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


వ్యాపారాల్లో వాటాలు లాక్కోవడం

## ఇప్పుడే చూస్తున్నాం

సీఎం చంద్రబాబు

2

# ప్రతి కుటుంబానికి లబ్ధి

- ఒక కుటుంబం ఒక యూనిట్‌గా..
- ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్‌ప్రెన్యూర్
- అందుకు అనుగుణంగానే పాలసీలు, ప్రణాళికలు
- అభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం పెంచాలి
- పీ-4 ప్రాజెక్టులతో పేదరికానికి కళ్లెం
- పెద్దల దాతృత్వంలో పేదరిక నిర్మూలన
- అధికారులకు సీఎం చంద్రబాబు సూచన
- జనాభా వృద్ధిరేటుపై అధికారులతో సమీక్ష

3





## రూ.10 కోట్లు లాక్కున్న తలశిల

- పోలీసులూ అందుకు సహకరించారు
- వైసీపీ ఎమ్మెల్సీపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు
- నగదు, ఆస్తిని లాక్కున్న శంకర నారాయణ
- మాజీ మంత్రిపైనా ఫిర్యాదుల వెల్లువ

2

- చంద్రబాబు దృష్టికి వైసీపీ దురాగతాలు
- విచారణకు ఆదేశిస్తానన్న సీఎం
- కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన సీఎం
- అన్న క్యాంటీన్‌కు రూ.లక్ష విరాళమిచ్చిన వృద్ధురాలు
- అభినందించిన సీఎం చంద్రబాబు

## నిరంతరంగా ధాన్యం కొనుగోలు

- పౌరసరఫరాలు, వ్యవసాయ అధికారులకు సీఎం ఆదేశం
- క్షేత్రస్థాయిపై దృష్టి సారించాలని సూచన
- నిర్లక్ష్యం వహిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ధాన్యం కొనుగోలు, చెల్లింపులపై సీఎం సమీక్ష

5

## దందాపై దండెత్తాలి!

- వైసీపీ దుర్మార్గాలు తేలాల్సింది ప్రజాకోర్టులోనే..
- ప్రజలు పోరాట చైతన్యం చూపాల్సింది ఇప్పుడే..
- అప్పుడే.. వైసీపీ మాఫియా నుంచి ఆస్తులకు రక్షణ
- అరబిందో పాలైన పోర్టు ఆస్తులు స్వాధీనం చేసుకోవాలి
- మెడపై కత్తిపెట్టిన జగన్ మాఫియాకు శిక్షలు పడాలి

3

## సమస్యలు పరిష్కరించి అండగా నిలుస్తాం

- 49వ రోజు ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్ భరోసా
- ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరణ
- పలు సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు
- రాష్ట్ర వ్యాప్తంగా భారీగా తరలి వచ్చిన అర్జీదారులు

- వివరాలు 4లో..





## సాగు, వృద్ధికి సంపూర్ణ సహకారం

- వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి రుణ పరిమితి పెంపు
- నాలెడ్జ్ ఎకానమీకి నాబార్డు పూర్తి మద్దతు
- నాబార్డు ఐకానిక్ భవనం ఏడాదిన్నరలో పూర్తి
- నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ ప్రకటన...
- సీఎం చంద్రబాబుతో చైర్మన్ విస్తృత భేటీ

2



'యువగళం యువతకు మనోబలం' పుస్తకావిష్కరణ

- లోకేష్ పాదయాత్ర కళ్లకు కట్టినట్లుగా ఉంది
- సీఎం చంద్రబాబు ప్రశంసలు

5

## నా ఉద్యోగం నిలబెట్టారు!

- మంత్రి లోకేష్‌కు తుని ఆర్టీసీ డ్రైవర్ లోవరాజు కృతజ్ఞతలు
- కుటుంబంతో సహా మంత్రి లోకేష్‌ని కలిసిన లోవరాజు

5



ఇళ్ల పట్టాల్లో అవకతవకల..

## నిగ్గు తేలుస్తాం

- అక్రమాల లెక్క రెవెన్యూ సదస్సుల్లో వెలికి తీస్తాం
- అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారంగా రెవెన్యూ సదస్సులు
- రేపటి నుంచి 33 రోజుల పాటు నిర్వహణ
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టీకరణ

7

## రాష్ట్రంలో నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం..

- వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో ముఖ్య భూమిక
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

6

## రాష్ట్రంలో అల్లర్లకు జగన్ రెడ్డి కుట్ర

- ఐదేళ్లు రాష్ట్రాన్ని నాశనం చేసి ఇప్పుడు పోరుబాట పేరుతో డ్రామాలు
- రెవెన్యూ సదస్సులతో భూదందాల బాగోతం బయటపడుతుందని ఉలికిపాటు
- మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

10

## ఫిల్మ్ పాలసీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- సమగ్ర నివేదిక వచ్చాక సినీ పెద్దలతోనూ భేటీ
- సినిమా టికెట్ల రేట్ల పెంపునకు నిర్దిష్ట విధానం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

8

## వైసీపీ నేత ఇసుక అక్రమ తవ్వకాలు

- ప్రశ్నించినందుకు దాడికి యత్నించాడు
- ప్రజావినతుల్లో ఫిర్యాదు

8

104లోనే రూ.175 కోట్లు దోచేస్తే..

## 108లో ఇంకెంత దోచి ఉంటారు?

- అరబిందో అక్రమాలపై సీబీఐ లేదా సీఐడీతో విచారణ జరిపించాలి
- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

9

## ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

- రైతులు అధైర్యపడవద్దు, అండగా ఉంటాం
- ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు రానివ్వం
- మంత్రి మనోహర్ స్పష్టీకరణ

9

## బడ్జెట్లో బీసీ సంక్షేమానికి పెద్దపీట

- మీడియా సమావేశంలో మంత్రి సవిత

7

## 7న పాఠశాలల్లో 'పెద్ద పండుగ'

- రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ - టీచర్ సమావేశాలు
- బాపట్ల మున్సిపల్ హై స్కూల్‌లో జరిగే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్

11

చైతన్యరథం

# రూ.10 కోట్లు లాక్కున్న తలశిల

- పోలీసులూ అందుకు సహకరించారు
- వైసీపీ ఎమ్మెల్సీపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు
- చంద్రబాబుకు అర్జీ ఇచ్చిన బాధితుడు
- నగదు, ఆస్తిని లాక్కున్న శంకర నారాయణ
- మాజీ మంత్రిపైనా ఫిర్యాదుల వెల్లువ
- చంద్రబాబు దృష్టికి వైసీపీ దురాగతాలు
- విచారణకు ఆదేశిస్తానన్న ముఖ్యమంత్రి
- కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన సీఎం
- సమస్యలు పరిష్కరిస్తానని బాధితులకు హామీ
- అన్న క్యాంటీన్‌కు రూ.లక్ష విరాళమిచ్చిన వృద్ధురాలు
- అభినందించిన సీఎం చంద్రబాబు





అమరావతి (చైతన్య రథం): గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నేతల దుర్మార్గాలు, దురాగతాలపై బాధితులు ఒకొక్కరు వరుసగా బయటకు వస్తున్నారు. వైసీపీ నేతల అరాచకాలతో తమకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించుకుంటున్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ముఖ్యమంత్రికి... తమపై వైసీపీ మూకలు దుర్మార్గంగా ఎలా దాడులు చేసింది, ఆస్తులు ఎలా దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారనే దానిని బాధితులు వివరించారు. తమకు న్యాయం జరిగేలా చూడమని సీఎం చంద్రబాబుకు విన్నవించుకున్నపుడు.. అన్యాయాలు, అక్రమాలపై విచారణకు ఆదేశిస్తానని సీఎం హామీ ఇచ్చారు.



అలాగే దివ్యాంగులు, వృద్ధులనుంచి అర్జీలు తీసుకున్న సీఎం, తక్షణసాయం అందించారు.

## ఎమ్మెల్సీ తలశిల రఘురాంపై ఫిర్యాదు

అధికారాన్ని అడ్డంపెట్టుకుని వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం తమ తండ్రిపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, నాటి సీఐ రవీంద్ర, ఏసీపీ హనుమంతురావుతో బెదిరించి రూ.10 కోట్ల విలువైన ఆస్తులు రాయించుకున్నారని గొల్లపూడికి చెందిన కాలెంపూడి అభిరామ్ సీఎంకు ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ ఎన్నికల్లో తన తండ్రి రవీంద్ర నామినేషన్ వేశారన్న అక్కసుతో వేధించి కేసులు పెట్టి 73 రోజులు జైల్లో పెట్టారని వాపోయారు. తమ దగ్గర అప్పు తీసుకున్న వారిని తిరిగి ఇవ్వనివ్వకుండా అడ్డుకుని రూ.3.5 కోట్లు నష్టపోయేలా చేశారని, వైసీపీ వేధింపులతో బలవన్మరణానికి పాల్పడ్డారని అభిరామ్ కన్నీటిపర్యంతమయ్యారు. తలశిల రఘురాంపై విచారణ చేయిస్తే ఇలాంటి దుర్మార్గాలు ఎన్నో బయటకు వస్తాయని చెప్పారు.

## శంకర్ నారాయణది అదే దారి

వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగావున్న శంకర్ నారాయణ బెదిరించి మరీ తమ ఆస్తులను బలవంతంగా లాక్కున్నారని సత్యసాయిజిల్లా పెనుకొండ మండలం చంద్రగిరికి చెందిన జి.మధు మొరపెట్టుకున్నారు. ఆ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నాటి సీఐ శ్రీహరి, ఎస్ఐ భాషా తిరిగి తమనే బెదిరించారన్నారు. తనను, తన భార్యను నాలుగు రోజులపాటు స్టేషన్లో ఉంచి తమ ఇంట్లోని రూ.38 లక్షల నగదు, ఇతర ఆస్తి పత్రాలు తీసుకెళ్లారని అర్జీలో మొరపెట్టుకున్నారు. తమకుచెందిన కొంత భూమిని ఎస్ఐ, సీఐ అమ్ముకున్నారని, తగిన న్యాయం చేయాలని కోరారు. చంపావతి నదినుంచి అక్రమంగా ఇసుక తరలింపును అడ్డుకున్నందుకు 2022లో తనపై వైసీపీ నేత మైపాడు ప్రసాద్ దాడి చేశారని, తిరిగి తనపైనే కేసులు పెట్టారని నెల్లిమర్లకు చెందిన పి సురేష్ చెప్పుకొచ్చారు.



## అన్న క్యాంటీన్‌కు రూ.లక్ష విరాళం

అన్నక్యాంటీన్‌కు గొల్లపూడికి చెందిన వృద్ధురాలు యలమంచిలి బేబీ సరోజిని రూ.లక్ష రూపాయలు విరాళంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. ఎప్పటినుంచో పొదుపు చేస్తూ వచ్చిన సొమ్మును అన్న క్యాంటీన్‌కు విరాళంగా ఇచ్చానన్నారు. ఈ సందర్భంగా సరోజినీని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

## వ్యాపారాల్లో వాటాల లాక్కోవడం ఇప్పుడే చూస్తున్నాం: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): అధికారం అండతో గన్నుపెట్టి ఆస్తులు రాయించుకోవడం ఎక్కడా లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. వ్యాపారాల్లో వాటాలు తీసుకున్న ఘటనలు దేశ చరిత్రలోనే లేవన్నారు. కొత్త తరహా నేరాలపట్ల చర్యలేంటో ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని పేర్కొన్నారు. అవినీతి గురించి విన్నాం కానీ.. వ్యాపారాల్లో వాటాలు లాక్కోవడం ఇప్పుడే చూస్తున్నామన్నారు. తుపాకీ చూపించి మరీ ఆస్తుల్లో వాటాలు లాక్కోవడం మునుపెన్నడూ లేదన్నారు. ముంబయిలో మాఫియా బృందాలు లాక్కునే ఆస్తులను సీజ్ చేసే చట్టం ఉందని.. ఆ అంశంపై సమాచారం తెప్పించుకుంటామని చెప్పారు. ఆస్తులను పోగొట్టుకున్న వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.



# సాగు, వృద్ధికి సంపూర్ణ సహకారం

- వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి రుణ పరిమితి పెంపు
- నాలెడ్జ్ ఎకానమీకి నాబార్డు పూర్తి మద్దతు
- నాబార్డు ఐకానిక్ భవనం ఏడాదిన్నరలో పూర్తి
- నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ ప్రకటన...
- సీఎం చంద్రబాబుతో చైర్మన్ విస్తృత భేటీ

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి మరింత రుణ సహకారం అందిస్తామని నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ జీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలను నాలెడ్జ్ ఎకానమీలో మరింత మెరుగు పర్చేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబుతో నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ జీ బుధవారం సమావేశమయ్యారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు సహకారం, మత్స్యరంగం అభివృద్ధివంటి అంశాలపై చర్చించారు. స్వయం సహాయక బృందాలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నాలకు నాబార్డు మద్దతుగా నిలుస్తుందని షాజీ కృష్ణన్ జీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద పీపీపీ విధానంలో రాష్ట్రవాటాగా వయబిలిటీ గ్యాప్ నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని సీఎం అన్నారు. ఏపీకి ఆర్ఐడీఎఫ్ కింద అందించే అదనపు కేటాయింపులు, సహకార సంఘాలకు రాయితీలు మరింత అందిస్తామని షాజీ కృష్ణన్ జీ పేర్కొన్నారు. రాష్ట్రంలో మత్స్యకారరంగాన్ని అభివృద్ధి చేయడంతోపాటు ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం కోసం ఎఫ్ఐడీఎఫ్ కింద మంజూరైన రూ.450 కోట్లను వినియోగంపైనా సమావేశంలో చర్చ జరిగింది. దేశానికే ఆదర్శవంతంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని నాబార్డు చైర్మన్ అభినందించారు. అంతేకాకుండా అమరావతిలో ఐకానిక్ నాబార్డు భవనాన్ని ఏడాదిన్నరలోనే పూర్తి చేస్తామని నాబార్డు చైర్మన్ హామీ ఇచ్చారు. నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయాన్ని హైదరాబాద్ నుండి విజయవాడకు మార్చడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.



చైతన్యరథం

# ప్రతి కుటుంబానికి లబ్ది

- ఒక కుటుంబం ఒక యూనిట్‌గా..
- ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్‌ప్రెన్యూర్
- అందుకు అనుగుణంగానే పాలసీలు, ప్రణాళికలు
- అభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యం పెంచాలి
- పీ-4 ప్రాజెక్టులతో పేదరికానికి కళ్లెం
- పెద్దల దాతృత్వంలో పేదరిక నిర్మూలన
- అధికారులకు సీఎం చంద్రబాబు సూచన
- జనాభా వృద్ధిరేటుపై అధికారులతో సమీక్ష



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఒక్కో కుటుంబాన్ని ఒక్కో యూనిట్‌గా తీసుకుని వారి కుటుంబ సభ్యుల ప్రొఫైల్‌కు తగ్గట్టు ప్రభుత్వ పథకాలు అందించడంపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి, 1995 తర్వాత అనేక పరిపాలనాపరమైన సంస్కరణలు చేపట్టి ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేశామన్నారు. ఇప్పుడు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అర్హులందరికీ పథకాలు అందించి, పేదరికంలేని సమాజాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత, ఆరోగ్య భద్రత అందించే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు.

## పేదరిక నిర్మూలనే లక్ష్యం

అభివృద్ధి- ఆర్థికరంగాల్లో ప్రజల్ని భాగస్వాములుగా చేస్తేనే రాష్ట్రంలో పేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ కింద మరిన్ని ప్రాజెక్టులు ప్రవేశపెడితే పేదరికంలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. పీ-4 ప్రాజెక్టుకు రాజధాని అమరావతి నిర్మాణం ఒక ఉత్తమ ఉదాహరణగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజలు రాజధాని కోసం భూములిచ్చారని, రాజధాని నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటే, ప్రైవేటు సంస్థలు ఇందులో భాగస్వాములు అయ్యాయని.. ఆ విధంగా ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అలాగే 'పీఎం సూర్యఘర్' పథకం కింద ఇంటింటికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ద్వారా సౌర విద్యుదుత్పత్తి చేయడం కూడా ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమైందన్నారు. ప్రతి గృహ వినియోగదారు తమ ఇంటిపై సోలార్ ప్యానల్స్ అమర్చుకోవడం, ఇందుకోసం ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం, వాటికి సంబంధించి నిర్వహణ బాధ్యతలు ప్రైవేటు సంస్థలు చూసుకోవడం.. ఇలా సమిష్టి భాగస్వామ్యం ఉత్తమ ఫలితాలు తెస్తుందని చెప్పారు. ఈ తరహాలోనే మరిన్ని పీ-4 ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు.

## పేదరిక నిర్మూలనకు పెద్దల దాతృత్వం

రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ-4 వంటి కార్యక్రమాలు చేపడుతూనే, మరోవైపు సమాజంలో సంపన్నవర్గాల నుంచి సాయం కూడా తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. చిన్న సాయంతో-పెద్ద మార్పు సాధించవచ్చనే నమ్మకంతో, ప్రతి సంపన్నులు, కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చి తమ దాతృత్వాన్ని చూపేలా వారిని చైతన్యపరచాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. బిల్ -మిలిందా గేట్స్ ఫౌండేషన్, అజిమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్, శివ్‌నాడార్ ఫౌండేషన్, టాటా ఫౌండేషన్ వంటివి దాతృత్వంలో ముందున్నాయని అలాంటి సంస్థలతో పాటు, ప్రవాసాంధ్రుల సాయం ఇందుకోసం తీసుకోవాలని సూచించారు.

## జనాభా వృద్ధి రేటు తగ్గుదలపై సమీక్ష

రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు పెరిగేలా జపాన్, చైనా, ఆస్ట్రేలియా వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు అత్యల్పంగా ఉండటం, వృద్ధుల సంఖ్య పెరుగుతూ -యువత సంఖ్య రోజురోజుకూ తగ్గడం, ఆధారపడి జీవించేవారు ఎక్కువగా ఉండటంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

## అత్యల్పంగా రాష్ట్ర జనాభా వృద్ధి

రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు 2021 లెక్కల ప్రకారం అత్యల్పస్థాయికి పడిపోయింది. జాతీయ సగటులో మూడోవంతు మాత్రమే వృద్ధిరేటు నమోద వుతోంది. దేశంలో జనాభా వృద్ధి రేటు 9 శాతం ఉంటే, రాష్ట్రంలో 3.5శాతం మాత్రమే ఉంది. 2011 లో రాష్ట్ర జనాభా వృద్ధి రేటు 7.10 శాతంగా ఉంటే, దశాబ్ద కాలంలో ఇది 3.5శాతానికి పడి పోయింది. ఆధారపడి జీవనంసాగిస్తున్నవారు దేశంలో 48శాతం ఉండగా,రాష్ట్రంలో ఇంకాస్త ఎక్కువగా 49.10 శాతం మంది ఉన్నారు.

## పెరుగుతున్న వయో వృద్ధుల సంఖ్య

రాష్ట్రంలో 0 -14 ఏళ్లలోపు చిన్నారులు 20.51 శాతంవుంటే, 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న వారు 67.10 శాతంగా ఉన్నారు. 60 ఏళ్ల వయసు పైబడిన వారి శాతం 12.40గా ఉంది. రాష్ట్రంలో వృద్ధుల సంఖ్య 2016తో పోలిస్తే 2021 నాటికి పెరుగుతూ వస్తోంది. అటు ఒక్కో కుటుంబం లోని సగటు సభ్యుల సంఖ్య జాతీయ స్థాయితో పోల్చుకుంటే రాష్ట్రంలో తక్కువుంది. దేశంలో ఒక్కో కుటుంబంలో సగటున 4.1మంది ఉండగా, రాష్ట్రంలో 3.2 మంది మాత్రమే ఉన్నారు.

## సంతానోత్పత్తిలో తగ్గుదల

రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గిపోగా, జీవన కాలం రేటు పెరిగిందని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2020 సంవత్సరానికిగాను సంతా నోత్పత్తి రేటులో జాతీయ సగటు 2.0 ఉంటే, ఆంధ్ర ప్రదేశ్ సగటు 1.5 మాత్రమే ఉంది. దేశంలో కన్నా రాష్ట్రంలో జననాల సంఖ్య గణనీయంగా తగ్గింది. జీవనకాలం కూడా దేశీయ సగటు కన్నా ఏపీలో ఎక్కువే ఉంది.జాతీయ సగటు ఆయుర్దాయం 69ఏళ్లు ఉంటే, రాష్ట్రంలో ఇది 70 ఏళ్లకు చేరింది. అలాగే శిశుమరణాల రేటులోనూ రాష్ట్రంలో తగ్గుదల కనిపిం చింది. ప్రతివెయ్యి శిశుజననాలకు ఐఎంఆర్ దేశంలో 28, రాష్ట్రంలో 24గా నమోదైన విషయాన్ని సమా వేశంలో చర్చించారు. సమీక్షా సమావేశంలో సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

# దందాపై దండెత్తాలి!

- వైసీపీ దుర్మార్గాలు తేలాల్సింది ప్రజాకోర్టులోనే..
- ప్రజలు పోరాట చైతన్యం చూపాల్సింది ఇప్పుడే..
- పోర్టు ఆస్తుల కబ్జాపై ప్రజా నిరసనలు పెల్లుబుకాలి
- అప్పుడే.. వైసీపీ మాఫియా నుంచి ఆస్తులకు రక్షణ
- అరబిందో పాలైన పోర్టు ఆస్తులు స్వాధీనం చేసుకోవాలి
- మెడపై కత్తిపెట్టిన జగన్ మాఫియాకు శిక్షలు పడాలి

అమరావతి (చైతన్య రథం): కపట నాటక సూత్రధారి జగన్ ద్వంద్వ నీతి, దోపిడీ రీతి బట్టబయలు కావడంతో రాష్ట్ర ప్రజలలో ఆవేశం పెల్లుబుకుతోంది. కాసుల కక్కుర్తితో మెడపై కత్తులుపెట్టి.. విచక్షణారహితంగా వేల కోట్ల ఆస్తులను కైంకర్యం చేసిన వైనం వెలుగుచూడటం జగన్ మాఫియా దౌర్భాగ్య దోపిడీ విధానం మరోసారి తేటతెల్లమైంది. కాకినాడ డీప్ వాటర్‌పోర్టు, కాకినాడ సెజ్ వ్యవహారాలే కాదు.. రాష్ట్రంలో అనేకచోట్ల వైసీపీ సాగించిన వేల కోట్ల రూపాయల దందాలు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే -రాష్ట్ర ప్రజలు గుండెలు భగ్గుమంటున్నాయి. వైసీపీ బడా మాఫియా తమ స్థాయికి తగ్గట్టు వందల, వేల కోట్ల రూపాయలు దోచేసుకుంటే.. నియోజకవర్గ స్థాయిలోనూ నేతలు కోట్ల రూపాయల విలువ చేసే భూములు, ఆస్తుల కైంకర్యానికి పాల్పడ్డారంటూ బాధితవర్గం సాక్షాత్తూ ముఖ్యమంత్రికే విన్నవించుకుంటున్న దృశ్యాలూ లేకపోలేదు. ఏతావాతా ఎవరిస్థాయిలో వాళ్లు -రాష్ట్రాన్ని ఆర్థికంగా దోచేసిన వైనంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

ఇక కాకినాడ కేంద్రంగా వైసీపీ సాగించిన వేలకోట్ల అస్తుల దోపిడీ దందాను లోతుగా గమనిస్తే.. -కాకినాడ డీప్ వాటర్ పోర్ట్, కాకినాడ సెజ్ వాటాదారులైన కెవి రావు, జీఎంఆర్‌ల మెడపై కత్తిపెట్టి రూ.6 వేల కోట్ల విలువైన ఆస్తులను కేవలం రూ.506 కోట్లకే కైంకర్యం చేసింది వైసీపీ మాఫియా. వైసీపీ నాయకుడు విజయసాయిరెడ్డి అల్లుడు కంపెనీ అయిన అరబిందో పేరుపై జగన్ మాఫియా ఈ దురాగతానికి పాల్పడింది. పెద్దవారి ఆస్తులకే రక్షణ లేకుంటే సామాన్యుల ఆస్తులకు రక్షణ ఎలా వుంటుంది?

జగన్, విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ముఠా కన్ను కాకినాడపై పడ్డాకే అక్కడనుంచి రూ.48 వేల కోట్ల విలువైన పేదల బియ్యం అక్రమ రవాణా జరిగింది. ప్రయివేటు ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయి.

అందుకే కాకినాడ మాఫియా ముఠాపై కెవి రావు ఫిర్యాదుపై సిఐడి నమోదు చేసిన కేసును ప్రజలు స్వాగతిస్తున్నారు.

భయపెట్టి కొట్టేయ్యాలనే ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం చెన్నైకి చెందిన శ్రీధర్ మరియు సంతానం కంపెనీ మరియు ముంబైకి చెందిన మరో ఆడిట్ సంస్థతో కాకినాడ సీపోర్టుపై తప్పుడు ఆడిట్ లెక్కలు రాయించారు. ప్రభుత్వానికి రూ.994 కోట్లు పన్ను ఎగ్గొట్టినట్టు ఆడిట్ రిపోర్టు సృష్టించారు. దీని తరువాత కెవి రావుకు విజయసాయిరెడ్డి ఫోన్‌చేసి వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డిని కలవమని ఆదేశించాడు.

మీరు ప్రభుత్వానికి వెయ్యి కోట్లు పన్నులు ఎగ్గొట్టారని.. మొత్తం మీ కుటుంబం జైలుపాలు కాకూడదనుకుంటే మీ సీపోర్టు కంపెనీ షేర్లన్నీ మాకు విక్రయించాలని కెవి రావుకు బెదిరింపుతో కూడిన హుకుం జారీ చేశాడు విక్రాంత్‌రెడ్డి.



ఎప్పుడూ ప్రభుత్వానికి రూపాయి కూడా పన్ను ఎగ్గొట్టలేదని కెవి రావు చెప్పడంతో.. ఇది నా మాటకాదు జగన్ మాట అని, కాదంటే మీ కుటుంబం జైలుకేనని విక్రాంత్‌రెడ్డి భయపెట్టారు.

తాడేపల్లి ప్యాలెస్‌కు కెవి రావును విక్రాంత్‌రెడ్డి తీసుకెళ్లాడు. పెద్ద మనసుతో వేల ఎకరాల సెజ్‌వాటాను రూ.12 కోట్లకే మనకు ఇచ్చేందుకు అంగీకరించారని విక్రాంత్ సంతోషంగా జగన్‌కు చెప్పారు. ఇది చాలా అన్యాయమని కెవి రావు చెప్పబోతుండగా, విక్రాంత్ చెప్పినట్లు చేయమని జగన్ కఠినంగా చెప్పారు.

10 వేల ఎకరాలున్న కాకినాడ సెజ్‌లో జీఎంఆర్‌కు 51శాతం వాటా, కెవి రావుకు 46 శాతం వాటా కలిగి ఉంది. రూ.2,300 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ ఓడరేవు కూడా నిర్మించాలని జీఎంఆర్ నిర్ణయించి 2019లో నాటి సీయం చంద్రబాబుతో శంకుస్థాపన చేయించింది.

భోగాపురం విమానాశ్రయం కాంట్రాక్టు 2019లో టీడీపీ ప్రభుత్వంలో జీయంఆర్‌కు వచ్చింది. కాకినాడ సెజ్‌లోని వాటాను అరబిందోకు ఇవ్వకపోతే భోగా పురం కాంట్రాక్టు రద్దు చేస్తామని బెదిరించి సెజ్‌ను రాయించుకున్నారు.

ఇలా మెడపై కత్తిపెట్టి రూ.6,000 కోట్ల విలువైన ఆస్తులు కలిగి, ఏడాదికి రూ.170 కోట్లు లాభాలు ఆర్జిస్తున్న పోర్టు.. సెజ్ ఆస్తుల్ని కేవలం రూ.506 కోట్లకే రాయించుకోవడం క్షమించరాని నేరం. దీనివల్లే జగన్ పాలనలో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు పోయి ఇక్కడ నిరుద్యోగం పెరిగింది.

పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి పెట్టిన ఆడిట్ సంస్థలు కెవి రావు ప్రభుత్వానికి రూ.994కోట్లు పన్నులు ఎగ్గొట్టారని రిపోర్టు ఇచ్చిన చేతులతోనే, ఆస్తులు అరబిందోపరంకా గానే పన్ను ఎగవేత రూ.9 కోట్లేనని తిరగరాశారు. ఇది ఆర్గనైజ్డ్ క్రైమ్ కాదా? కంచే చేను మేయడం కాదా? సీఐడి త్వరగా విచారణ పూర్తి చేసి మాఫియాపై చార్జ్‌షీట్ వేయాలి.

రోజుకొకటిగా వెలుగుచూస్తున్న వైసీపీ భారీ దోపిడీ వ్యవహారాలపై ఎన్డీయే ప్రభుత్వం గట్టి చర్యలు తీసు కోవాలన్న డిమాండ్‌తో రాష్ట్ర ప్రజలు క్రమంగా ర్యాలీ అవుతున్నారు. తన పాలనా వైఫల్యాలను, దోపిడీ విధా నాన్ని కప్పిపుచ్చేందుకు డిసెంబర్ 11నుంచి ప్రజల్లోకి రావాలనుకుంటున్న జగన్‌ను -ఎక్కడికక్కడ నిలదీయ డానికి ప్రజలు ఉద్యుక్తులవుతున్నారు. వైసీపీ మాఫియా దందాపై ఇప్పటికే మొదలైన చర్చను దారి మళ్లించేం దుకు.. పోరాట యాత్రతో డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ తెరలేపారన్న విషయం ప్రజలకు ఇప్పటికే అర్థమైంది. ఎక్కడికక్కడ దుర్మార్గ జగన్‌ను నిలువరించి.. వైసీపీ దోపిడీపై నిగ్గదీసేందుకు ప్రజలు సన్నద్ధమవుతున్నారు. జగన్ మాఫియాపై పార్టీలకతీతంగా ప్రజలు నిరసన తెలపకపోతే రేపు ఎవరి ఆస్తులకూ రక్షణ వుండదన్న భావన ప్రజల్లో మొదలైంది. ప్రజల ధన, మాన, ప్రాణా లకు రక్షణ కావాలంటే రాజకీయ ముసుగులో వున్న జగన్ మాఫియాకు చోటుఇవ్వరాదు, జాలి చూపరాదు. ఇది కాకినాడ పోర్టు ఆస్తుల అన్యాక్రాంత సమస్యతో పాటు ప్రజలందరి ప్రయివేటు ఆస్తుల రక్షణ సమస్య. అందుకే-జగన్ మాఫియాపై ప్రజా చైతన్యం పెల్లుబుకు తోంది. ప్రజల వ్యక్తిగత ఆస్తుల రక్షణకే చేటు తెచ్చిన జగన్‌ను నిగ్గదీసేందుకు ప్రజలు సమాయత్తమవుతున్నారు.

# సమస్యలు పరిష్కరించి అండగా నిలుస్తాం

- 49వ రోజు ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్ భరోసా
- ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరణ
- పలు సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు
- రాష్ట్ర వ్యాప్తంగా భారీగా తరలి వచ్చిన అర్జీదారులు




అమరావతి (చైతన్యరథం): ప్రజాదర్బార్ వినతుల్లో వచ్చే సమస్యలు పరిష్కరించి బాధితులకు అండగా నిలుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఉండవల్లిలోని నివాసంలో 49వ రోజు ప్రజాదర్బార్‌కు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రిని కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలను విన్నవించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి నారా లోకేష్, పలు సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు అన్ని విధాల అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

## విడదల రజిని అండతో అక్రమంగా సస్పెండ్ చేశారు

వైసీపీ పాలనలో అప్పటి మంత్రి విడదల రజిని అండతో నాడు-నేడు పనుల్లో అవినీతికి బాధ్యుడిని చేసి అక్రమంగా సస్పెండ్ చేశారని, తన సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరించాలని పల్నాడుజిల్లా చిలకలూరి పేటకు చెందిన స్కూల్ అసిస్టెంట్ వి.వీరయ్య. మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. నాడు-నేడు పనుల్లో అవినీతికి పాల్పడిన చిలకలూరిపేట జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే.రత్నజ్యోతిని కాపాడేందుకు అప్పటి పల్నాడు డీఈవో కాగిత శ్యామూల్, నరసరావు పేట ఎంఈవో ఎస్.వాగేశ్వరరావులను విడదల రజిని ప్రభావితం చేసి తనను బలిపశువును చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తన సస్పెన్షన్ పీరియడ్‌ను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ఆన్ డ్యూటీ గా నమోదు చేసి జీతభత్యాలు చెల్లించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో 19 ఏళ్లుగా అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న ఐటీ, మేనే జర్, ఏఈ, ఎంబీసీ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డీఈఓ, అటెం డర్ల సర్వీసును గుర్తించి కాంట్రాక్ట్ బేసిక్ విధానంలోకి మార్చాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతి నిధులు విజ్ఞప్తి చేశారు. ఐటీఐ సివిల్ బ్రాంచ్‌తో వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న వారిని ఖాళీగా ఉన్న ఏఈ పోస్టుల్లో మండల ఇంఛార్జ్‌లుగా నియమించాలని కోరా రు. ఫీల్డ్‌లో పనిచేస్తున్న వర్క్ ఇన్‌స్పెక్టర్లకు, ఎంబీసీలకు ఎఫ్‌టీఏ మంజూరు చేసేలా చర్యలు తీసుకువాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సమాన పనికి సమాన వేతనం అందేలా చూడాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన వారికి త్వరితగతిన నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా బుట్టాయ గూడెం మండలం రెడ్డిగణపవరం ఏజెన్సీ ప్రాంత రైతు లు విజ్ఞప్తి చేశారు. ఏడేళ్ల క్రితం నోటిఫికేషన్ ఇచ్చిన ప్పటికీ ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదని, గిరి జనులను కొంతమంది దళారులు తప్పుదోవ పట్టిం చారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

వైసీపీ అండతో తమ భూములను ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం సానిపాయ గ్రామానికి చెందిన గుగ్గిళ్ల భూదేవి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందిన గుగ్గిళ్ల చిన్నప్ప కుటుంబం వైసీపీ నేతల అండతో తమ భూముల సరిహద్దు రాళ్లను దౌర్జన్యంగా పెకలించి ఆక్రమించారని, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రీసర్వే నిర్వహించిన తమ భూములను తమకు అప్పగించడం తో పాటు ప్రాణరక్షణ కల్పించాలని కోరారు. పరిశీ లించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గోపాలమిత్రల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సంబంధిత సిబ్బంది విజ్ఞప్తి చేశారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన గోపాలమిత్ర వ్యవస్థను వైసీపీ ఉద్దేశపూర్వకంగా నాశనం చేసిందని, ఏహెచ్‌ఏల నియామకానికి సంబంధించిన పరీక్షల్లో అక్రమాలకు పాల్పడ్డారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గోపాలమిత్రల కోసం గత టీడీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో 48ని తిరిగి అమలుచేయాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి  లోకేష్ భరోసా ఇచ్చారు.

విద్యుత్ శాఖలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. 2022 పీఆర్సీలో తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది బకాయిలు చెల్లించడంతో పాటు అనుభవాన్ని బట్టి కేడర్‌ను మార్చాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

మంగళగిరి నియోజకవర్గంలోని కేఎల్ యూనివర్సిటీ నుంచి రేవేంద్రపాడు వరకు ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని గుండిమెడ గ్రామానికి చెందిన సరిత విజ్ఞప్తి చేశారు. వారం క్రితం కేఎల్ యూనివర్సిటీ వరకు రోడ్డు మరమ్మతులు చేసి అనంతరం పనులు నిలిపివేశారన్నారు. ఈ మార్గంలో ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని, రాత్రి వేళల్లో ఎలాంటి రవాణా సౌకర్యం ఉండటం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీధి లైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని వివరించారు. గుండిమెడ పంచాయతీలో వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

















# నిరంతరంగా ధాన్యం కొనుగోలు

- పౌరసరఫరాలు, వ్యవసాయ అధికారులకు సీఎం ఆదేశం
- క్షేత్రస్థాయిపై దృష్టి సారించాలని సూచన
- నిర్లక్ష్యం వహిస్తే.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ధాన్యం కొనుగోలు, చెల్లింపులపై సీఎం సమీక్ష



అమరావతి (చైతన్య రథం): రైతులనుండి ధాన్యం కొనుగోలు క్రమం తప్పకుండా జరగాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న సమస్యలు సాకుగా చూపి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈమేరకు ఉండవల్లి నివాసంలో అధికారులతో బుధవారం సీఎం సమీక్ష నిర్వహించారు. ఏ ఒక్కచోటా ధాన్యం కొనుగోలు జరగలేదన్న మాట ఉత్పన్నం కాకూడదని హెచ్చరించారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలకు వెనుకాడమని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు సమయంలో రైతులుపడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీ కావన్నారు. నాటి పరిస్థితులు పునరావృతం కాకుండా చక్కదిద్ది రైతుల నుండి సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో కొనుగోలు చేసిన నెలకు కూడా ధాన్యం డబ్బులు రైతులకు అందేవి కావని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24 గంటల్లోపే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తున్నామని, దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. ధాన్యం సంచుల సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గత ప్రభుత్వం గతేడాది 71,002 మంది రైతుల నుండి 4,43,904 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయగా.... ఈ యేడాది ఇప్పటి వరకు 1,30,580 మంది రైతుల నుండి 9,14,680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలోనే డబ్బులు రైతులకు అందించామని అధికారులు వివరించారు.



రాజధాని అమరావతి నిర్మాణ మహాత్కార్యానికి తమవంతుగా రూ.50 లక్షల విరాళాన్ని అందించారు మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ సుబుధేంద్రతీర్థరు. బుధవారం ఉండవల్లి ముఖ్యమంత్రి నివాసంలో సీఎం చంద్రబాబును కలిసిన సుబుధేంద్రతీర్థరు స్వామి విరాళం చెక్కును స్వయంగా ముఖ్యమంత్రికి అందిస్తూ.. నిరాఘాటంగా అమరావతి నిర్మాణం సాగాలని ఆశీర్వదించారు. రాజధానికి విరాళం అందించిన పీఠాధిపతి, ఆయన పరివారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# నా ఉద్యోగం నిలబెట్టారు!

- మంత్రి లోకేష్‌కు తుని ఆర్టీసీ డ్రైవర్ లోవరాజు కృతజ్ఞతలు
- దేవర సినిమా పాటకు డ్యాన్స్ వేయటంతో సస్పెన్షన్ వేటు
- మంత్రి లోకేష్ చొరవతో సస్పెన్షన్ రద్దు
- కుటుంబంతో సహా మంత్రి లోకేష్‌ని కలిసిన లోవరాజు



అమరావతి (చైతన్యరథం): తుని ఆర్టీసీ డిపో డ్రైవర్ లోవరాజు బుధవారం రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి తన ఉద్యోగం నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విధి నిర్వహణలో ఉండగా దేవర సినిమాలోని పాటకు స్టెప్పులు వేసి నాగరాజు సస్పెన్షన్‌కు గురి కాగా.. మంత్రి లోకేష్ స్పందించి, ఆయన సస్పెన్షన్ రద్దు చేయించిన విషయం తెలిసిందే. తన సస్పెన్షన్ రద్దుచేయించి, తిరిగి విధుల్లోకి తీసుకునేలా చొరవ చూపించిన మంత్రి లోకేష్‌ను బుధవారం కుటుంబంతో సహా కలిసి లోవరాజు కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ జిల్లా తుని ఆర్టీసీ డిపోలో లోవరాజు అవుట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 24న బస్సు రౌతులపూడి నుంచి తుని డిపోకు వెళ్తుండగా మార్గమధ్యలో కర్రల లోడ్ ట్రాక్టర్ అడ్డొచ్చింది. చిన్న రోడ్డు కావడం, బస్సు ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో బస్సును నిలిపివేశారు. ఈ లోగా ప్రయాణికుల కు వినోదం పంచడానికి సరదాగా కాసేపు దేవర సినిమాలోని పాటకు డ్యాన్స్ వేశాడు. ఇది కాస్తా ఓ యువకుడు వీడియో తీయడంతో వైరల్ అయింది. సోషల్ మీడియాలో డ్రైవర్ లోవరాజు డ్యాన్స్ చూసిన మంత్రి లోకేష్ మెచ్చుకున్నారు. ఈ లోగానే నిబంధనలు ఉల్లంఘించారనే కారణంతో లోవరాజును అధికారులు సస్పెండ్ చేశారు. ఈ విషయం మంత్రి లోకేష్ దృష్టికి రావడంతో సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా కలుస్తానని మాట ఇచ్చారు. దీంతో లోవరాజు కుటుంబంతో సహా వచ్చి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా లోవరాజు యోగక్షేమాలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని చెప్పారు.

# రోశయ్య సేవలు చిరస్మరణీయం

**- మంత్రి లోకేష్ నివాళి**



అమరావతి (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. ప్రజాసేవలో, రాష్ట్రాభివృద్ధిలో రోశయ్య చెరగని ముద్రవేశారని కొనియాడారు. దివంగత రోశయ్య సేవలు చిరస్మరణీయమన్నారు.

### ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్‌పై

# అసత్య ప్రచారాలు నమ్మొద్దు

**- మంత్రి గొట్టిపాటి**

అమరావతి (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెప్పారు.



అర్హులైన ప్రతిఒక్కరూ దీన్ని వినియోగించుకోవాలని కోరారు. 15,17,298 ఎస్సీ కుటుంబాలకు, 4,75,557 ఎస్టీ కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తోందని తెలిపారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది టీడీపీ ప్రభుత్వమే అని గుర్తుచేశారు. దీనిపై వైసీపీ నేతలు, నీలి మీడియా చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని కోరారు. కూటమి ప్రభుత్వంపై బురద చల్లేలా కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు.

# 'యువగళం యువతకు మనోబలం' పుస్తకావిష్కరణ

- లోకేష్ పాదయాత్ర కళ్లకు కట్టినట్లుగా ఉంది
- సీఎం చంద్రబాబు ప్రశంసలు



అమరావతి (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రపై రూపొందిన 'యువగళం యువతకు మనోబలం' పుస్తకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత, ఆంధ్రనాడు ఎడిటర్ మద్దినేని హరిబాబును సీఎం చంద్రబాబు ప్రశంసించారు. పుస్తకంలో పాదయాత్ర పూర్తిగా కళ్లకు కట్టినట్లుగా ఉందన్నారు. ఇటువంటి పుస్తకాలు ప్రజా చైతన్యానికి, వారి పురోభివృద్ధికి తోడ్పాటు అందిస్తాయన్నారు. పుస్తకంలో పాదయాత్ర సమగ్రంగా ఉందని, ఎటువంటి పొగడ్తలకు తావివ్వకుండా జరిగింది జరిగినట్లు పూర్తి పాదయాత్రను ప్రతిబింబించిందన్నారు.

టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ పుస్తకం చాలా బాగుందని,ఇటువంటి పుస్తకాలు ప్రజా చైతన్యాన్ని తీసుకువస్తాయని, పొగడ్తల్లో మోయకుండా ఉన్నది ఉన్నట్టు అక్షరీకరించడం చాలా అభినందనీయమని పుస్తక రచయితలను అభినందించారు.

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మాట్లాడుతూ పూర్తి పాదయాత్రపై పుస్తకం రావడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. రచయిత హరిబాబును అభినందించారు.

ఈ సందర్భంగా మద్దినేని హరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా యువగళం యువతకు మనోబలం పుస్తకావిష్కరణ జరగడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ యువగళం మహా పాదయాత్రలో అప్పటి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజల పడుతున్న ఇబ్బందుల గురించి నారా లోకేష్ ప్రజలకు వివరించిన విధానాన్ని కళ్ళకు కట్టినట్లుగా రచించి పుస్తక రూపంలో ప్రజలకు అందించే ప్రయత్నంలో హరిబాబు చేసిన కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇంటిగంట మునిరత్నం నాయుడు, ఆంధ్రనాడు దినపత్రిక విలేకరులు గురు మోహన్, వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## ఇళ్ల పట్టాల్లో అవకతవకల..

# నిగ్గు తేలుస్తాం

- అక్రమాల లెక్క రెవెన్యూ సదస్సుల్లో వెలికి తీస్తాం
- అనర్హులకు కేటాయించిన ఇళ్ల పట్టాలు వెనక్కి
- లీజు, కేటాయింపు భూముల వినియోగంపైనా పరిశీలన
- అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారంగా రెవెన్యూ సదస్సులు
- రేపటి నుంచి 33 రోజుల పాటు నిర్వహణ
- ఆ తర్వాత 45 రోజుల కాల వ్యవధిలో ఫిర్యాదులకు పరిష్కారం
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారం చూపేందుకే ఈ నెల ఆరో తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 17,564 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం భూ వివాదాలను పరిష్కరించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయకపోగా...అంతులేని భూదాహంతో ప్రజల నుండి భూములను లాగేసుకునేందుకు మరిన్ని సమస్యలు సృష్టించారని ధ్వజమెత్తారు.వైసీపీ పాలన ఫలితంగా గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో భూ వివాదాలు నెలకొన్నాయని చెప్పారు. వీటిని పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం చేసే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రెవెన్యూ అంశాలపైన సమీక్షలు చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా ప్రజల సమస్యలను తీర్చేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించామని, ఈ నెల ఆరో తేదీన ఈ సదస్సులు ప్రారంభమై 33రోజుల రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో జరగుతాయని చెప్పారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణ నేపథ్యంలో బుధవారం మంగళగిరిలోని సీసీఎల్ఎ కార్యాయలం నుంచి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదులు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామంలోనూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ పాపాల పరంపర కారణంగా భూ వివాదాలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయని, వాటన్నింటికీ పరిష్కారం చూపేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూ రికార్డులను ప్రదర్శిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న అసైన్డ్ భూములు, ఫ్రీ హోల్డ్ భూములు, లీజ్ భూములు, కేటాయింపు భూములు ఇలా అన్ని రకాల భూముల వివరాలు రెవెన్యూ సదస్సుల్లో ప్రకటిస్తామని చెప్పారు. ఆ గ్రామంలో ఎన్ని ఇళ్ల పట్టాలు మంజూరు చేశారనే వివరాలను కూడా వెల్లడిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చామని గొప్పగా చెప్పుకున్నప్పటికీ, వాటిల్లో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ఇళ్ల స్థలాలు నావి అని చెప్పుకునేందుకు ముందుకు రావడం లేదన్నారు. అంటే ఇళ్ల పట్టాల మంజూరులోనూ పెద్ద కుంభకోణం జరిగిందని అర్థమవుతోందన్నారు. వైసీపీ కార్యకర్తలకు పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలను కట్టబెట్టినట్లు తెలుస్తోందని, వీటన్నింటిపైన రెవెన్యూ సదస్సుల్లో చర్చించి లబ్ధిదారుల జాబితాలను వెల్లడించి అనర్హుల నిగ్గు తేలుస్తామని చెప్పారు. అనర్హులుగా తేలిన వారి నుండి ఇంటి స్థలాన్ని వెనక్కి తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తామని తెలిపారు. ఇళ్ల పట్టాల అంశంలోనే కాక అసైన్డ్ భూములు ఫ్రీ హోల్డ్ చేసిన వాటిల్లో ఏవైనా అక్రమాలు జరిగాయా అనేది కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. లీజు భూములు, కేటాయింపు భూములు ఆయా గ్రామాల్లో ప్రయోజనకరంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తామని, వాటిల్లోనూ అక్రమాలు జరిగితే వాటిని తిరిగి తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. సామాన్యుల భూములను అక్రమంగా 22 ఏ లో చేర్చారా.. లేదా అనే అంశాన్ని కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలిస్తామని, ఎవరైనా నష్టపోతే వారికి న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే బలవంతంగా సామాన్యుల నుండి ఎవరైనా భూములు లాక్కున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని, వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుపైన కూడా రెవెన్యూ సదస్సుల్లో చర్చిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# బడ్జెట్లో బీసీ సంక్షేమానికి పెద్దపీట

- రూ.39 వేల 7 కోట్లు కేటాయింపు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది బీసీలకు అత్యధిక నిధులు
- ఇంటికో వ్యాపారవేత్తను తయారు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- బీసీ అభ్యర్థుల కోసం 26 జిల్లాల్లో డీఎస్సీ ఉచిత కోచింగ్ కేంద్రాలు
- మీడియా సమావేశంలో మంత్రి సవిత




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం బీసీలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఈ ఏడాది బడ్జెట్లో రూ.39 వేల 7 కోట్ల నిధులను కేటాయించిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యుఎస్, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే బీసీ సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయించిన ప్రభుత్వంగా నిలిచిందన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ నుంచి నేటి సీఎం చంద్రబాబు వరకు బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనేందుకు ఇంత పెద్దఎత్తున నిధుల కేటాయింపే ప్రత్యక్ష నిదర్శనంగా పేర్కొన్నారు. అదే విధంగా బీసీ వర్గాలకు ఏడు కార్పొరేషన్ల ద్వారా వివిధ పథకాలకు రూ.17 వేల 319 కోట్లను కేటాయించడం కూడా శుభ పరిణామమని మంత్రి అన్నారు.

బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రూ.1,977.53 కోట్ల సబ్సిడీ రుణాలను అందజేయనున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు. వాటిలో రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ (50 శాతం) రూ.1,046.76 కోట్లు, ఎన్బీసీఎఫ్డీసీ టర్మ్ లోన్ల కింద రూ.129.29 కోట్లు, బ్యాంకు రుణంగా రూ.778.42 కోట్లు, లబ్ధిదారు వాటా(10 శాతం)గా రూ.22.96 కోట్లు మొత్తం కలిపి రూ.1,977.53 కోట్లు సబ్సిడీ రుణాలుగా అందిస్తారని మంత్రి పేర్కొన్నారు. దానివల్ల మొత్తం 1,33,849 మందికి ప్రయోజనం కలగనుందని తెలిపారు.

### డీఎస్సీ ఉచిత కోచింగ్ కేంద్రాలు

రాష్ట్రంలోని వివిధ బీసీ వర్గాల అభ్యర్థులకు 26 జిల్లాల్లో ఉచిత డీఎస్సీ కోచింగ్ కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించామని మంత్రి సవిత పేర్కొన్నారు. అదే విధంగా త్వరలో సివిల్ సర్వీస్ పరీక్షలకు కూడా ఉచిత కోచింగ్ కేంద్రాలను ప్రారంభించనున్నట్టు మంత్రి తెలిపారు.

### ఈడబ్ల్యుఎస్ వర్గాలకూ..

రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన(ఈడబ్ల్యుఎస్) వర్గాల వారి అభ్యున్నతికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవిత స్పష్టం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో ఈ వర్గాలకు 7 కార్పొరేషన్లకు రూ.10,273.80 కోట్లు కేటాయించినట్లు వివరించారు. కాపు, రెడ్డి, కమ్మ, ఈడబ్ల్యుఎస్, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కార్పొరేషన్లకు ఈ నిధులు కేటాయించారని తెలిపారు.

అంతేగాక కాపు కార్పొరేషన్ మినహా 6 కార్పొరేషన్ల కింద రూ.383.41 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్టు వివరించారు. దీనివల్ల 59,309 మందికి లబ్ధి కలుగుతుందని చెప్పారు. ఈ రుణాల్లో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ(50 శాతం) రూ.257.80 కోట్లు, బ్యాంకు రుణం, లబ్ధిదారుల వాటా రూ.125.61 కోట్లుగా ఉందని తెలిపారు. స్వయం ఉపాధి పథకాలు, వ్యవసాయ అనుబంధంగా మినీ డెయిరీ యూనిట్ల ఏర్పాటు, ఈడబ్ల్యుఎస్ నిరుద్యోగ యువతతో జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటు, ఈడబ్ల్యుఎస్ మహిళా సాధికారితకు ఫ్యాషన్ డిజైనింగ్/టైలరింగ్‌లో శిక్షణ, మహిళా సాధికారితకు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ, హాస్పిటాలిటీ సెక్టార్‌లో షార్ట్ టెర్మ్ కోచింగ్‌కు ఈ రుణాలు అందజేస్తారని తెలిపారు.

### కాపు కార్పొరేషన్‌కు రూ.4,647 కోట్లు

ఈ ఐదేళ్ళ కాలంలో కాపుల సంక్షేమానికి రూ.15 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల్లో చెప్పిన విధంగా మొదటి ఏడాది రూ.4,646.99 కోట్లు కేటాయించామని మంత్రి సవిత వివరించారు. కాపు యువత, మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.496.79 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ మొత్తం రూ.217.79 కోట్లు, బ్యాంకు రుణం రూ.229.25 కోట్లు, లబ్ధిదారుల వాటా రూ.49.75 కోట్లు కలిపి రూ.496.79 కోట్లని మంత్రి సవిత వివరించారు. స్వయం ఉపాధి పథకాలు, ఎంఎస్ఎంఈ గ్రూపులకు, కాపు మహిళల సాధికారతకు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, చంద్రన్న విద్యోన్నతి పథకానికి, మహిళలకు ఈవెంట్ మేనేజ్‌మెంట్ శిక్షణకు ఈ రుణాలు మంజూరు చేస్తారని మంత్రి సవిత తెలిపారు.

ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఎంఎస్ఎంఈలు, బీసీ కార్పొరేషన్ ద్వారా యూనిట్లను ఏర్పాటు చేస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణాలను అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బీసీ సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా బాస్కర్, శాఖ సంచాలకులు డా.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలో..

# ఇళ్ల నిర్మాణానికి స్థలాలు గుర్తించండి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి నారాయణ ఆదేశం**



అమరావతి (చైతన్యరథం): అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)ల పరిధిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి నారాయణ ఆదేశించారు. కర్నూలు, కడప, అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల అధికారులు, చైర్మన్లతో మంత్రి నారాయణ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా యూడీఏల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు. అర్బన్ అథారిటీల ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణం, లే అవుట్లను అభివృద్ధి చేసి అమ్మకాలు చేయడం ద్వారా ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. పట్టణ ప్రాంతాలకు సమీపంలో మిడిల్ ఇన్‌కం గ్రూప్, హై ఇన్‌కం గ్రూప్ ఇళ్లను నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ఇళ్ల నిర్మాణాల కోసం అవసరమైన భూమిని గుర్తించాలని ఆయా జిల్లాల జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ నెలాఖరులోగా స్థలం ఎంపిక పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. యూడీఏలకు నోడల్ అధికారిగా పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్‌ను నియమిస్తున్నట్లు తెలిపారు. యూడీఏలకు ఆదాయం వచ్చేలా టూరిజం ప్రాజెక్ట్‌లపై దృష్టి సారించాలని సూచించారు.

ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ కార్యదర్శి కన్నబాబు, డైరెక్టర్ హరినారాయణన్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, ఈఎన్‌సీ మరియన్న, మూడు యూడీఏల వీసీలు, మున్సిపల్ కమిషనర్లు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

### ఎయిమ్స్‌లో వాటర్ ప్లాంట్ల పనుల పరిశీలన

మంగళగిరి ఎయిమ్స్ సిబ్బంది, రోగులకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఇప్పటివరకూ తాగు నీటిని ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నారు. ఇతర అవసరాలకు గుంటూరు ఛానెల్, ఆత్మకూరు చెరువు నుంచి నీటి సరఫరా చేస్తున్నారు. ఎయిమ్స్ ఆవరణలోనే నీటిని శుద్ధి చేసి సరఫరాచేసే ప్లాంట్ల ఏర్పాటు ప్రారంభించినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో వీటి నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ ప్లాంట్ల నిర్మాణ పనులను వేగంగా జరిపిస్తోంది. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల పనులను పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ బుధవారం పరిశీలించారు. ప్రతి రోజూ 25 లక్షల లీటర్ల తాగు నీరు అందించేలా 8 కోట్లతో ఫిల్టర్ బెడ్లు, ఇతర నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై, తాగునీటి శుద్ధి జరిగే విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 15లోగా పనులు పూర్తయ్యేలా చూడాలని గుంటూరు పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దాసరి శ్రీనివాస్‌ను మంత్రి నారాయణ ఆదేశించారు.

# స్టెల్లా నౌకలో మరోసారి తనిఖీలు



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం నిల్వచేసిన స్టెల్లా ఎల్ పనామా నౌకలో మరోసారి తనిఖీలు చేపట్టారు. ఇందుకోసం పోర్టు, కస్టమ్స్, పౌరసరఫరాలు, పోలీసు, రెవెన్యూ అధికారులతో కూడిన బృందం బుధవారం సముద్రంలో నిలిచిఉన్న నౌకలోకి వెళ్లి పరిశీలించింది. రేషన్ బియ్యం నమూనాలు సేకరించి నిజానిజాలను బృందం నిగ్గు తేల్చనుంది. నౌకలో 640 టన్నుల పేదల బియ్యం ఉన్నట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ గత నెల 27న ప్రకటించారు. 29న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించి.. భద్రత వైఫల్యాలు, కీలక శాఖల పర్యవేక్షణ లోపాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అందరి దృష్టి కాకినాడ పోర్టుల వైపు మళ్లింది. కాకినాడ కేంద్రంగా గత ఐదేళ్లు రెచ్చిపోయిన రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వివాదాస్పద నౌక నుంచే ప్రక్షాళన ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బృందం బుధవారం నౌకను పరిశీలించింది.



# ఫిల్మ్ పాలసీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- **ఇండస్ట్రీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **సమగ్ర నివేదిక వచ్చాక సినీ పెద్దలతోనూ భేటీ**
- **సినిమా టికెట్ల రేట్ల పెంపుపై అధ్యయనం**
- **పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఫిల్మ్ పాలసీ తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో సినిమాటోగ్రఫీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పాలసీల మాదిరిగానే ఫిల్మ్ పాలసీకి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. త్వరలోనే సినిమా రంగానికి సంబంధించిన వారితో సమావేశం నిర్వహిం చాలన్న అంశం ప్రస్తావనకు తీసుకురాగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించా రు. సమగ్ర నివేదిక రూపొందించాక సినీ పరిశ్రమ పెద్దలతో భేటీ అయి చర్చిద్దామన్నారు. ప్రతిసారి సినిమా టికెట్ల రేట్ల పెంపు నిర్ణయం తీసుకునే విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఏ రకంగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలికంగా ఒక విధానం ఉంటే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమ పరిణామ క్రమాన్ని, చెన్నై నుంచి హైదరాబాద్‌కు తరలివచ్చిన అంశాన్ని మంత్రి అధికా రులకు వివరించారు.

రాష్ట్రంలో తెలుగుచలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఏపీలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్స్, రీ రికార్డింగ్ థియేటర్ల ఏర్పాటు అంశం ఈ సందర్భంగా ప్రస్తావనకు రాగా మంత్రి సావధానంగా విన్నారు. రాష్ట్రంలో తెలుగుచలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో హెూంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్, హెూం శాఖ స్పెషల్ సెక్రటరీ విజయ్‌కుమార్, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ హిమాన్షుశుక్లా, ఎఫ్‌డీసీ జనరల్ మేనేజర్ ఎం.వి.ఎల్.ఎన్.శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత ఇసుక అక్రమ తవ్వకాలు

- **నదిని ఆనుకుని ఉన్న ఊట బావిని కబళించాడు**
- **ప్రశ్నించినందుకు తమపై దాడికి యత్నించాడు**
- **ప్రజావినతుల్లో నీలంరాజుపేట వాసి ఫిర్యాదు**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయానికి బుధవారం సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీదారులు పోటెత్తారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం నీలంరాజుపేట గ్రామానికి చెందిన మురళి సమస్యను వివరిస్తూ చంపావతి నదిని అనుకుని ఉన్న ఊటబావి పక్కన వైసీపీ నేత మైపాడు ప్రసాద్ అర్ధరాత్రి సమయాల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండటంతో నీటి నిల్వలు పడిపోయి గ్రామాల్లో తాగునీటి సమ స్య ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బావి ద్వారా 11 గ్రామాలకు తాగునీరు అందుతుంది.. అక్రమ ఇసుక తవ్వకాన్ని ప్రశ్నించినందుకు తమపై దాడికి వచ్చాడని తెలిపారు. ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. అర్జీల స్వీకరణ కార్యక్ర మంలో ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పాల్గొన్నారు.

- తమ గ్రామంలో శ్రీనివాసులు అనే వ్యక్తి చనిపోతే అతని మరణానికి తనకు సం బంధం ఉందంటూ తనను అక్రమ అరెస్టు చేసి చేయని తప్పుకు 58 రోజులు జైల్లో పెట్టారు..దీనిపై సీఐడీతో విచారణ చేయించి అక్రమ అరెస్టు చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. తన పొలంలోని పంటను ధ్వంసం చేసి రూ.10 లక్షల ఆస్తి నష్టం కలిగించిన వారిపై కూడా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కర్నూలు జిల్లా పత్తి కొండ మండలం హెూసూరుకు చెందిన బోయ రామాంజనేయులు విజ్ఞప్తి చేశాడు.

- ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం సానికవరం గ్రామంలో తమకు భూమిని కబ్జాదారులు ఆక్రమించి సాగు చేసుకోగా కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చాం.. అయినా కబ్జాదారులు భూమిని దున్ని సాగు చేసుకుంటున్నారంటూ వారిపై చర్యలు తీసుకోవాలని సునిపెంటకు చెందిన ఆర్.డి.ప్రకాష్ అనే ఫిర్యాదు చేశాడు.

- గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది..సర్‌ప్లస్ స్టాఫ్ పేరుతో తాము చేస్తున్న ఉద్యోగ ప్రాంతాల నుంచి సుమారు 200 కిలోమీటర్ల దూరానికి బదిలీ చేశారు..నేటికీ తమను స్వస్థానాలకు బదిలీ చేయక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తమ సమస్యను పరిష్కరించాలని ప్రగతిశీల మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లు విజ్ఞప్తి చేశారు.







- గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేసి మాట్లాడినందుకు గత ప్రభుత్వం అన్యాయం చేసింది..11వ పీఆర్సీ ప్రకారం పెరగాల్సిన 23 శాతం జీతం పెంపుదలను అడ్డుకుంది..తమకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని పలువురు సీఆర్ఎమ్ టీచర్లు వినతిపత్రం అందజేశారు.

# ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

- రైతులు అధైర్యపడవద్దు, ప్రభుత్వం అండగా ఉంటుంది
- ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా సమస్యలు రానివ్వం
- కనీస మద్దతు ధర చెల్లించే బాధ్యత తీసుకుంటాం
- 24 గంటల్లో 93 శాతం రైతుల ఖాతాల్లో డబ్బు జమ
- మిల్లర్లు కూడా సహకరించాలి
- అవకతవకలకు పాల్పడే మిల్లర్లను బ్లాక్‌లిస్టులో పెడతాం
- రైతుల్ని ఇబ్బందిపెడితే దళారులపై క్రిమినల్ చర్యలు
- మంత్రి మనోహర్ స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): రైతు పండించిన చివరి బస్తా వరకు కొనుగోలు చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రతి బస్తాకు కనీస మద్దతు ధర చెల్లించే కొనుగోలు చేస్తామన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా మిల్లర్లు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. కనీస మద్దతు ధర వ్యవహారంలో అవకతవకలకు పాల్పడితే సహించమని హెచ్చరించారు. మిల్లర్ల వద్ద మోసం జరిగిందని తెలిస్తే అలాంటి వారిని బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. వాతావరణ పరిస్థితులను అడ్డుపెట్టుకుని కొంత మంది దళారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారని, కనీస మద్దతు ధర కంటే తక్కువ చెల్లించి కొనుగోలు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం కృష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో ధాన్యం కొనుగోళ్లపై క్షేత్ర స్థాయిలో మంత్రి పరిశీలన జరిపారు. చల్లపల్లి, ఘంటసాల మండలాల పరిధిలో స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్‌తో కలసి రోడ్లపై ఆరబోసిన ధాన్యం రాసుల వద్ద రైతులతో ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అవనిగడ్డలో ధాన్యం కొనుగోళ్లపై రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించామన్నారు. ఇక్కడ ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వానికే ధాన్యం అమ్మేందుకు రైతులు వేచిచూస్తున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా 40 రోజులపాటు సాగాల్సిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ మూడు రోజుల్లో చేపట్టాల్సి రావడంతో కొంత మేర ఇబ్బందులు తలెత్తాయి. ఆ ఇబ్బందులన్నింటినీ అధిగమించి రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే ప్రక్రియ ప్రారంభించాము. రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే డబ్బు వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం. 24 గంటల్లో 93 శాతం రైతులకు డబ్బు వారి ఖాతాల్లో జమయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ. 2,800 కోట్ల విలువ చేసే ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఒక్క కృష్ణా జిల్లాలోనే లక్షా 24 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాము. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతుకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎక్కడా పొరపాటు లేకుండా రైతుకు అండగా నిలబడుతుంది. రైతుని రాజు చేయడమే లక్ష్యంగా తామంతా పని చేస్తున్నామని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు.

### తొలిసారి కౌలు రైతులకు ఈ- క్రాప్ నమోదు సౌకర్యం

ఆర్థిక ఇబ్బందులున్నా ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోపే గత ప్రభుత్వం రైతులకు పెట్టిన రూ. 1674 కోట్ల బకాయిలు చెల్లించాం. ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంలోనూ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చాము. రైతు భరోసా కేంద్రాలను రైతు సహాయ కేంద్రాలుగా మార్చి అధికారులను క్షేత్ర స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంచాం. తొలిసారి కౌలు రైతులకు కూడా ఈ-క్రాప్ నమోదుకు అవకాశం కల్పించాం. కౌలు రైతులకు నేరుగా అకౌంట్లలో డబ్బు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం ఏ మిల్లుకు తీసుకువెళ్లాలనేది రైతు చేతిలో ఉండేది కాదు. సుదూర ప్రాంతాలకు ధాన్యాన్ని సొంత ఖర్చులతో తరలించి మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఉండేవి. అలాంటి ఇబ్బందులను అధిగమించి రైతే కావాల్సిన మిల్లును ఎంచుకునే వెసులుబాటు కూటమి ప్రభుత్వం కల్పించింది. కనీస మద్దతు ధర రూ.1725కి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. కొంత మంది దళారులు వర్షాలు వచ్చాక రైతులను మభ్యపెట్టి రూ.1400కి కొనే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అత్యవసర పరిస్థితులలో 25 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని అధికారులకు సూచించాం. రూ.1725 కనీస మద్దతు ధరకు రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, మిల్లర్లకు సైతం ఉంది. కృష్ణా జిల్లావ్యాప్తంగా ఉన్న మిల్లుల్లో సగం మిల్లుల్లోనే డ్రయ్యర్లు ఉన్నాయి. మిల్లర్లు డ్రైయింగ్ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రూ.9 సబ్సిడీ మిల్లర్లకే చెల్లిస్తాము. కృష్ణా జిల్లావ్యాప్తంగా మొత్తం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకుంటే, రెండు రోజుల్లోనే కొనుగోళ్లు లక్ష మెట్రిక్ టన్నులు దాటాయి. కొంత మంది దళారులు చేసిన ప్రచారం కారణంగా ప్రభుత్వ కొనుగోళ్లలో జాప్యం జరుగుతుందన్న భావనలో రైతులు ఉన్నారు. రైతులు అలాంటి అపోహలు పెట్టుకోవద్దు. ప్రతి గింజా ప్రభుత్వమే కొంటుందని మంత్రి మనోహర్ తెలిపారు.

### వచ్చే ఖరీఫ్ నాటికి సమస్యలన్నీ అధిగమిస్తాం

గడచిన ఐదేళ్లలో రైతులు అధికారులను కలిసి తమ సమస్యలు చెప్పుకొనే పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం అధికారులనే రైతుల దగ్గరకు పంపుతోంది. దేశంలో మొదటిసారిగా ఏఐ టెక్నాలజీ సాయంతో రైతుల సౌలభ్యం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చాం. ఆ నంబర్ కి రైతు వాట్సాప్ లో హాయ్ పెడితే చాలు ఎవ్వరితో సంబంధం లేకుండా ధాన్యం అమ్ముకునే వెసులుబాటు కల్పించాము. 7337359375 కి హాయ్ పెట్టి రైతు నేరుగా ధాన్యాన్ని అమ్ముకోవచ్చు. ఈ ప్రాంతంలో పండే బీపీటీ 1262తో పాటు కొన్ని రకాల గురించి ఆందోళన ఉంది. ఉదయం అధికారులతో సమీక్షించి రకంతో సంబంధం లేకుండా ప్రతి గింజా రైతు నుంచి కొనుగోలు చేయాల్సిందేనని ఆదేశాలిచ్చాము. గోతాల విషయంలోనూ అధైర్యపడవద్దు. మా ప్రభుత్వంలో నిజాయితీ ఉంది. వచ్చే ఖరీఫ్ నాటికి సమస్యలు అధిగమిస్తాం. కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి ప్రభుత్వం తరఫున డ్రయ్యర్ సదుపాయం ఏర్పాటు చేస్తాం.

ఇప్పటికే దీపం పథకం ద్వారా నెల రోజుల్లోనే 82 లక్షల మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేశాము. క్షేత్రస్థాయి పర్యటనలో రోడ్ల మీద ఆరబెట్టిన ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశాం. ఎక్కడా సమస్యలు రాకుండా చూసు కుంటాం. ఎవరూ అధైర్యపడవద్దని మంత్రి మనోహర్ భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఆర్డీఓ కె. స్వాతి, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, స్థానిక అధికారులు, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

---

## 104లోనే రూ.175 కోట్లు దోచేస్తే..

# 108లో ఇంకెంత దోచి ఉంటారు?

- అరబిందో అక్రమాలపై సీబీఐ లేదా సీఐడీ విచారణ జరిపించాలి
- ట్రస్టు పేరుతో సేవ ముసుగులో ఘోరమైన పాపాలు చేశారు
- గోల్డెన్ అవర్ పాటించకుండా లక్షల మంది ప్రాణాలు తీశారు
- అమాయకులను బలితీసుకున్న యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి
- విజయసాయి కుటుంబసభ్యులకు ఏమైనా ప్రత్యేక చట్టాలున్నాయా?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజం

నెల్లూరు(చైతన్యరథం): గతంలో సత్యం రామలింగ రాజు, జీవీకే సంస్థలు 108 సర్వీసులను సమర్థవంతంగా నిర్వహించి రోల్ మోడల్‌గా నిలిస్తే.. 2019లో 108,104 అంబులెన్సుల బాధ్యతను జీవీకే నుంచి అరబిందో సంస్థ చేజిక్కించుకుని అక్రమాలకు పాల్పడిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. అరబిందో రంగంలోకి దిగినప్పటి నుంచి ప్రభుత్వం చెల్లించే నిర్వహణ ఖర్చులను అమాంతంగా రెట్టింపు చేశారు..ట్రస్టు ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో అందించాల్సిన సేవలను వ్యాపారమయం చేసి దోపిడీచేశారని ధ్వజమెత్తారు. 2019 వరకు ఒక్కో 108 అంబులెన్స్‌కు పాతదైనా, కొత్తదైనా నెలకు జీవీకేకి రూ.1.30లక్షలు చెల్లిస్తుంటే అరబిందో వచ్చిన తర్వాత పాతవాహనానికి రూ.2.28లక్షలు, కొత్త వాహనానికి రూ.1.78లక్షలకు పెంచారని గుర్తుచేశారు. 104 అంబులెన్స్‌కు నెలకు రూ.1.80 లక్షలు చెల్లించేలా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. 104 అంబులెన్స్ నిర్వహణకు సంబంధించి అరబిందో సంస్థ రూ.175కోట్లు అదనంగా వసూలు చేసిందని అధికారుల విచారణలో తేలిందని తెలిపారు. ఒక్క 104 అంబులెన్సులకు సంబం ధించి రూ.175 కోట్లు దోచేస్తే..ఇక 108 అంబులెన్స్‌ల విషయంలో ఎన్ని కోట్లు తిని ఉంటారో అర్థం చేసుకోవచ్చన్నారు.

### గోల్డెన్ అవర్ పాటించకుండా లక్షల మంది ప్రాణాలు తీశారు



రెండున్నరేళ్ల కాలంలో 34 లక్షలకు పైగా కేసులకు సంబంధించి 17.80 లక్షల మంది పేషెంట్ల విషయంలో గోల్డెన్ అవర్ పాటించలేదని కాగ్ నివేదిక వెల్లడించింది. ప్రమాదానికి గురైన బాధితుడు గంటలోపు ఆస్పత్రికి చేరితే గోల్డెన్ అవర్‌గా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పరిగణిస్తుంది. అంబులెన్సుకు నెలకు రూ.లక్ష అదనంగా తీసుకుంటున్నా 67శాతం కంటే ఎక్కువ కేసుల్లో గోల్డెన్ అవర్‌లో ఆస్పత్రికి చేర్పించడంలో నిర్లక్ష్యంచేశారు. 108సర్వీసులకు 731 అంబులెన్స్‌లు నిర్వహణ సరిగాలేక రోజుకు సుమారు 150 వాహనాలను ఐడిల్‌గా పెట్టి సేవలకు వినియోగించలేదు. ఒక్కో అంబులెన్సు రోజుకు కనీసం 4కేసులకు అటెండ్ కావాలి. ఈ లెక్కన 150వాహనాలను నడపక పోవడం వల్ల ఎంతమందికి 108 సేవలు దూరమయ్యాయో అర్థం చేసుకోవచ్చు. ఒక వ్యక్తిని మరో వ్యక్తి చంపితే పాత ఐపీసీ సెక్షన్ 302 చట్టం ప్రకారం జైలుకు పంపి జీవిత ఖైదు విధిస్తారు.. కొన్ని కేసుల్లో మరణశిక్షలు విధిస్తారు. దర్యాప్తు సంస్థల నివేదికలను పరిశీలించిన తర్వాత 2.5ఏళ్ల కాలంలో సుమారు 34లక్షల కేసులకు సంబంధించి 17.80 లక్షల మందిని గోల్డెన్ అవర్‌లో ఆస్పత్రులకు తరలించలేకపోయారని తేలి పోయింది. ఆ 17.80 లక్షల మందిలో ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయి ఉంటాయో తలుచుకుంటేనే బాధకలుగుతుంది. ట్రస్టు పేరుతో 104, 108అంబులెన్స్ బాధ్యతలను అరబిందో చేపట్టి సుమారు రూ.400 కోట్లు వరకు దోచేయడంతో పాటు ఎందరో అమాయకుల ప్రాణాలు బలితీసుకుంది. విజయసాయిరెడ్డి వియ్యంకుడు రాంప్రసాద్‌రెడ్డి, అల్లుడు రోహిత్ ఆధ్వర్యంలోని అరబిందో సంస్థ చేసిన పాపాలకు ఏ శిక్ష వేయాలి. కాసుల కక్కుర్తితో ప్రజాధనం దోపిడీ చేసింది కాక అమాయకుల ప్రాణాలు తీసినవారికి కఠినశిక్షలు పడాలి. ఒక ప్రాణం పోతేనే జీవితఖైదు, మరణశిక్షలు విధిస్తే వేలాది మంది ప్రాణాలు పోయేందుకు కారణమైన వారికి ఏ శిక్షలు విధించాలి. పేదలప్రాణాలు ప్రాణాలుకావా? వేల కోట్లు దోచుకునే అరబిందో కంపెనీ ప్రతినిధుల ప్రాణాలకు ప్రత్యే కత ఉందా? పేదల ప్రాణాలను నిర్లక్ష్యం చేసే వారికి గుణపాఠంచెప్పేలా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు, వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. రూ.25 వేలు లంచం తీసుకున్న తహసీల్దార్‌ను క్షణాల్లో అరెస్టు చేస్తున్నారు.. ఈ లెక్కన వందల కోట్లు దోచేసిన వారి విషయంలో ఎలా స్పందించి ఉండాలి? విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు కాబట్టి ప్రత్యేక చట్టాలుంటాయా? ప్రభుత్వం, అధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని కఠిన చర్యలు చేపట్టాలి. తప్పు చేసిన వారిని శిక్షించాలి.. మోసపోయిన వారిని రక్షించాలి. ఇది ఆషామాషీ కేసు కాదు..సీబీఐ లేదా సీఐడీ ద్వారా సమగ్ర విచారణ జరపాలని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో అల్లర్లకు జగన్ రెడ్డి కుట్ర

- ఐదేళ్లు రాష్ట్రాన్ని నాశనం చేసి ఇప్పుడు పోరుబాట పేరుతో డ్రామాలు
- విద్య, వైద్యం, విద్యుత్ రంగాలను నాశనం చేసిందెవరు
- రెవెన్యూ సదస్సులతో భూదందాల బాగోతం బయటపడుతుందని ఉలికిపాటు
- ఆందోళనలు సృష్టించి అభివృద్ధిని అడ్డుకునే కుట్ర
- జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తిని ఒకసారి నమ్మి మోసపోయాం
- కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులేస్తోంది
- జగన్ రెడ్డి అరాచకాలను ప్రజలంతా ఏకమై నిలదీయాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు

మచిలీపట్నం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడం చూసి తట్టుకోలేక నిందారోపణలు చేసేందుకు జగన్ రెడ్డి సిద్ధమవడం సిగ్గుచేటని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి చేస్తున్న ప్రతి అరాచకాన్ని ప్రజల ముందుంచుతాం.. జగన్ రెడ్డి సృష్టించిన విధ్వంసం నుండి రాష్ట్రాన్ని బయటపడేయటం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టం చేశారు. మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియాతో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే జగన్ రెడ్డి ఐదేళ్ల పాపాలను కడిగేందుకు శ్రీకారం చుట్టామన్నారు. జగన్ గ్యాంగ్ దోపిడీలన్నీ బట్టబయలు చేస్తున్నాం. దాన్ని చూసి తట్టుకోలేకనే ప్రజల్లో ఆందోళనలు సృష్టించేందుకు పోరుబాట అంటూ డ్రామాలకు శ్రీకారం చుట్టారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డికి పోరుబాట అంటూ ప్రజల్లోకి వచ్చే అర్హత ఉందా? బతకాలంటే కూడా భయపడే పరిస్థితి కల్పించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే.. అసెంబ్లీ సమావేశాలకు వచ్చి సమస్యలపై చర్చించాల్సింది. అసెంబ్లీ సమావేశాలను ఎగ్గొట్టి పోరుబాట చేస్తాం.. రోడ్డెక్కి ధర్నాలు చేస్తామంటే ప్రజలు నమ్మబోరు. రాష్ట్రాన్ని ఏం చేసేందుకు పోరుబాట అంటున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని మంత్రి రవీంద్ర డిమాండ్ చేశారు.

**పోర్టు దందాలు పెట్టినా నమ్మరు**

పారిశ్రామిక వేత్తల్ని బెదిరించి, పరిశ్రమల్ని తరిమేస్తే.. ఇప్పుడిప్పుడే అన్నీ తిరిగొస్తున్నాయి. ఉద్యోగులు సకాలంలో జీతాలు అందుకుంటున్నారు. రైతులు సకాలంలో పంట అమ్ముకుని, గంటల వ్యవధిలోనే నగదు పొందుతున్నారు. గతంలో కంటే 5శాతం అధికంగా తేమ ఉన్నా పంటను అమ్ముకోగలుగుతున్నారు. ఇంతగా ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వంపై నిందలేయడానికే పోరుబాటా? రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలకు జగన్ దోపిడీ, అరాచక పాలన కారణం కాదా? రైతుల కన్నీటి వ్యథకు కారణమెవరు? ఐదేళ్లలో కాలువల్లో పూడికలు తీయకుండా, నీరు పారకుండా చేసి అవస్థలకు గురిచేసిందెవరు? అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాలువల్లో పూడిక తొలగించి, సాగునీరిచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది. ధాన్యం తరలించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. ఐదేళ్ల పాలనలో జగన్ ఎప్పుడైనా ఇలా చేశారా?



గ్రామగ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నాం. గత ఐదేళ్లలో సాగించిన భూ దందాలు బయటపడతాయనే భయంతోనే ప్రజల్లోకి వెళ్తానంటూ జగన్ డ్రామాలాడుతున్నారు. జగన్ రెడ్డి పర్యటనలు కాదు కదా.. పోర్టు దందాలు పెట్టినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని మంత్రి రవీంద్ర ఎద్దేవా చేశారు.

***కరెంటు బిల్లులపై జగన్ మాట్లాడటమా..***

కరెంటు బిల్లుల గురించి మాట్లాడే కనీస అర్హత కూడా జగన్ రెడ్డికి లేదు. గతంలో తెలుగుదేశం అధికారంలోకి వచ్చే నాటికి లోటు విద్యుత్ ఉండగా.. దాన్ని అధిగమించడమే కాకుండా మిగులు ఉత్పత్తి కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాం. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే విద్యుత్ పీపీఏలు రద్దు చేసి, అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ బిల్లులు భారీగా పెంచి ప్రజలపై మోయలేని భారవ మోపారు. అతి తక్కువ ధరకు విద్యుత్ సరఫరా చేసేలా చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయడంపై ఎందుకు మాట్లాడడం లేదో సమాధానం చెప్పాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో చేసిన దుర్మార్గాల గురించి మాట్లాడేందుకు, నాడు నేడు పేరుతో విద్యా వ్యవస్థకు చేసిన ద్రోహం గురించి మాట్లాడేందుకు జగన్ సిద్ధమా అని మంత్రి రవీంద్ర సవాల్ విసిరారు.

పేదల బియ్యాన్ని కూడా పందికొక్కుల్లా బొక్కిన ఘనత జగన్ రెడ్డికి మాత్రమే దక్కుతుంది. లక్షల టన్నుల బియ్యం విదేశాలకు ఎగుమతి చేసుకుని జేబులు నింపుకున్న దుర్మార్గుడు జగన్ రెడ్డి. కేంద్రం ఉచితంగా అందించిన బియ్యాన్ని కూడా బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం నిజం కాదా. ఐదేళ్లుగా సాగించిన దందాలన్నీ ఒక్కొక్కటీ బయటపడుతున్నాయనే భయంతో ప్రజల్లోకి వెళ్తానంటూ డ్రామాలాడుతున్నాడు. జగన్ రెడ్డికి ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేయడం, డ్రామాలతో ప్రజల్ని మభ్యపెట్టడం అలవాటుగా మారిపోయిందని మంత్రి రవీంద్ర ధ్వజమెత్తారు.

***జనమే నిలదీయాలి***

ప్రజల్లోకి వస్తానంటున్న జగన్ రెడ్డిని.. రాష్ట్ర అప్పుల గురించి ప్రజలు నిలదీయాలి. ఐదేళ్లుగా జరిగిన దాడులు, దుర్మార్గాల గురించి నిలదీయాలి. అన్న క్యాంటీన్లు ఎందుకు మూసేశారో, ఇళ్ల పట్టాల పేరుతో దోపిడీ ఎలా జరిగిందో ప్రశ్నించాలి. జగన్ రెడ్డి లాంటి అరాచక శక్తిని ఒక సారి నమ్మి మోసపోయాం. మరోసారి నమ్మితే.. రాష్ట్రాన్ని మనం కాపాడుకోలేం. ప్రజలంతా ఏకమై మొన్నటి ఎన్నికల్లో చక్కటి తీర్పునిచ్చారు. దాన్ని అభివృద్ధికి వాడుకుందాం. చౌకబారు ఎత్తుగడలతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే అరాచక శక్తుల్ని, ప్రత్యేకంగా వైసీపీ బ్యాచ్‌ను రాష్ట్రం నుండి తరిమికొడదామని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

### దేశ చరిత్ర, సంస్కృతి, కళలు ప్రతిబింబించేలా

## మూడురోజుల పాటు 'కృష్ణవేణి సంగీత నీరాజనం'



- రేపు విజయవాడలో ప్రారంభం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ
- హాజరు కానున్న కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, షెకావత్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశ సాంస్కృతిని, చరిత్రను, ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను, స్థానికంగా ప్రఖ్యాతి పొందిన సంగీతం, నృత్య ప్రతిభను ప్రపంచానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ నెల 6,7,8 తేదీల్లో విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కార్యక్రమం వివరాలను మంత్రి దుర్గేష్ వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు.

అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా కళాకారులు వస్తారన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కళలకు కాణాచి అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళా, సాంస్కృతిక వైభవాన్ని పునరుజ్జీవింపజేసేందుకు నిర్వహిస్తున్న అద్భుతమైన కార్యక్రమంగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని అభివర్ణించారు. భారతదేశంలో అనాదిగా పరిఢవిల్లుతున్న కళలు, సంస్కృతిని ప్రజలందరికీ తెలియజేసి పునరుత్తేజం పొందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖకు సంబంధించి ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను ప్రపంచానికి తెలియపరుస్తామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల చొరవతో, పర్యాటక శాఖ కృషితో కేంద్ర ప్రభుత్వం సాస్కి(స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) పథకం ద్వారా పర్యాటక రంగానికి దాదాపు రూ.177 కోట్లు కేటాయించిందన్నారు. ఆ నిధులతో అఖండ గోదావరి, గండికోట ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక (డీపీఆర్) పంపించగా సానుకూలత వ్యక్తమైందన్నారు. జనవరి నుండి పనులు ప్రారంభిస్తామన్నారు.

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రాజమహేంద్రవరం వద్ద గోదావరిపై వందేళ్ల చరిత్ర కలిగి నిరుపయోగంగా ఉన్న హేవలాక్ బ్రిడ్జిని రూ. 99 కోట్లతో అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. గ్లాస్ బ్రిడ్జి, బోట్ రైడింగ్, వాటర్ స్పోర్ట్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. బ్రిడ్జి లంకను అభివృద్ధి చేస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి అద్భుత పర్యాటక కేంద్రంగా రాజమహేంద్రవరంను తీర్చిదిద్దుతామన్నారు. అదే విధంగా కడియం నర్సరీని తీర్చిదిద్ది పర్యాటక కళ తెస్తామన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్ర, గొప్ప వారసత్వ సంపదకు ప్రతీక అయిన గండికోటలో అడ్వెంచర్ టూరిజం అభివృద్ధికి శ్రీకారం చుడతామన్నారు. గ్రాండ్ కాన్యన్ తరహాలో గండికోటలో అంతర్జాతీయ పర్యాటక మౌలిక వసతులు కల్పించి ఇంటర్నేషనల్ ఐకానిక్ టూరిస్ట్ డెస్టినేషన్ సెంటర్‌గా మార్చేందుకు చర్యలు చేపడతామన్నారు.

కేరళకన్నా అద్భుతమైన ప్రకృతి సౌందర్యం ఆంధ్రప్రదేశ్ సొంతమని మంత్రి దుర్గేష్ తెలిపారు. టూరిస్టులు ఏదైనా పర్యాటక ప్రాంతానికి వస్తే మూడు నాలుగు రోజులు గడిపేలా మౌలిక వసతులు కల్పించి, టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఈ తరహా మరిన్ని కార్యక్రమాలను విస్తృతపరుస్తామన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, వెల్‌నెస్, హెరిటేజ్, అడ్వెంచర్ టూరిజంలను అభివృద్ధి చేస్తామన్నారు.

గత ఐదేళ్ల పాలనలో నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లను విమర్శించేందుకే నాటి పర్యాటక శాఖ మంత్రి పని చేశారన్నారు. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి చేద్దామన్న ఆలోచన కూడా చేయలేదని విమర్శించారు. తద్వారా పర్యాటక రంగం కుంటుపడిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని, త్వరలోనే రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటించారు.

### నాటక రంగానికి ఉషోదయ సేవలు అభినందనీయం

- టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ
- సంస్థ 18వ వార్షికోత్సవంలో నటులకు సన్మానం



గుంటూరు, (చైతన్యరథం): నాటక రంగం మనుగడకు ఉషోదయ కళానికేతన్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసనీయమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీ ఎస్) చైర్మన్ మన్నవ మోహనకృష్ణ కొనియాడారు. ఉషోదయ కళానికేతన్ సంస్థ, కట్రపాడు 18వ వార్షికోత్సవం సందర్భంగా గుంటూరు బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమానికి మన్నవ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉషోదయ కళానికేతన్ సంస్థలో నటించిన నటీనటులను మన్నవ సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటక రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. భారతీయ సంస్కృతికి ప్రతిరూపాలైన కలలు అంతరించిపో కుండా కాపాడుతున్న సంస్థలకు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. టెక్నా లజీ సరికొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత సమాజంలో కూడా నాటక ప్రదర్శనలతో ప్రతిఒక్కరూ సేద తీరుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఉషోదయ వంటి సంస్థలు చేస్తున్న కళాభివృద్ధికి ప్రభుత్వపరంగా అండగా ఉంటామని తెలిపారు. ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని ఆకాం క్షించారు. కూటమి ప్రభుత్వ హయాంలో కళాభివృద్ధి జరగడం తథ్యమని స్పష్టం చేశారు.

## గుంటూరు జీజీహెచ్ వైద్యుల విచారణ

- రఘురామ కస్టోడియల్ హింస కేసు

ఒంగోలు (చైతన్యరథం): ప్రస్తుత డిప్యూటీ స్పీకర్, నరసాపురం మాజీ ఎంపీ రఘురామకృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలకు గురిచేసిన కేసులో గుంటూరు జీజీహెచ్ వైద్యులను పోలీసులు విచారించారు. రఘురామ వైద్య నివేదికను అప్పటి జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభావతి ట్యాంపరింగ్ చేశారనే ఆరోపణలపై పోలీసులు నమోదు చేసిన కేసులో నిందితుల జాబితాలో ఆమెను కూడా చేర్చారు. ఈ నేపథ్యంలో బుధవారం గుంటూరు జీజీహెచ్ సిబ్బందిని ప్రకాశం ఎస్పీ దామోదర్ విచారించారు. జీజీహెచ్ ఆర్ఎంవో సతీష్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేంద్ర, ఈసీజీ టెక్నీషియన్ నాగరాజు విచారణకు హాజరయ్యారు. ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో ముగ్గురినీ 5 గంటల పాటు ఎస్పీ విచారించి.. వారి వాంగ్మూలాలు నమోదు చేశారు.

# సాంస్కృతిక వైభవ పునరుద్ధరణే లక్ష్యం

- నాటక కళాకారుల పింఛన్ పునరుద్ధరణకు కృషి
- పద్యనాటకం తెలుగు వారికే సొంతం
- కళా, సాంస్కృతిక పునరుజ్జీవానికి అందరి సహకారం అవసరం
- కళాకారుల ప్రోత్సాహానికి రోడ్‌మ్యాప్
- మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటన
- వేడుకగా నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి ప్రమాణ స్వీకారం, ఘంటసాల 102వ జయంతి వేడుకలు



అమరావతి (చైతన్యరథం): కళలు, సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటించారు. నృత్య, నాటక, సృజనాత్మకత, సాంస్కృతిక అకాడమీలతో కళారంగానికి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో బుధవారం గాన గంధర్వుడు, పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారమహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల విగ్రహానికి మంత్రి కందుల దుర్గేష్, గుమ్మడి గోపాలకృష్ణ, నాయకులు, కళాకారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ చేత మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పద్య నాటకంలో గుమ్మడి గోపాలకృష్ణతో సరితూగే సమకాలీన నటుడు లేడని గుర్తుచేశారు. మన తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాల్లో పెంపొందించారన్నారు. తెలుగు సంస్కృతిలోనే పద్య నాటకం ఒక భాగమని, రాగయుక్తంగా పద్య నాటకాన్ని ప్రదర్శించడంలో మన శైలి ప్రపంచంలో మరే భాషకు లేదన్నారు. అంతటి విశిష్టత ఉన్న పద్య నాటకం కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన గుమ్మడి గోపాలకృష్ణ మనందరికీ ఆదర్శనీయుడని మంత్రి దుర్గేష్ కొనియాడారు.

### కళాకారులకు అండగా..

గత ప్రభుత్వ హయాంలో కళలు, సాంస్కృతిక వైభవాలు క్షీణించాయని, వాటిని మళ్లీ పునరుద్ధరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, కళాకారులకు చేయూతనందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. కళాకారులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, వారికి నిలిచిపోయిన పింఛన్లు పునరుద్ధరించేందుకు యోచిస్తున్నామన్నారు. పర్యాటక, కళా రంగాన్ని పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవి రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయన్నారు. పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించేందుకు కళాకారులు తమ వంతు సహకారం అందిస్తూ వస్తున్నారని, ఇకపై కూడా వారి సేవలు సద్వినియోగం చేసుకుంటామన్నారు. కళాకారులను ప్రోత్సహించేందుకు ఒక రోడ్‌మ్యాప్ రూపొందిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు.

సమర్థుడైన నాయకుడు ఉంటే ఆ జట్టు కచ్చితంగా విజయం సాధిస్తుందని, అలాగే నాటక అకాడమీకి సమర్థుడైన నాయకుడు గుమ్మడి గోపాలకృష్ణ బాధ్యతలు స్వీకరించడం శుభపరిణామమని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇకపై కళాకారుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కళారంగానికి వన్నె తెచ్చిన గుమ్మడి సారథ్యంలో ఇక ఆయా రంగాలు కొత్త శోభను సంతరించుకుని, నూతన కళాకారులకు కొత్త ఊపు వస్తుందని ఆశిస్తున్నానన్నారు. తొలి నాళ్లలో సినిమాటోగ్రఫీ మంత్రిగా చేసిన నేటి సీఎం చంద్రబాబు, స్వయానా కళాకారుడైన నేటి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో సాంస్కృతిక వైభవం వెలుగొందుతుందని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు.

### నాటక రంగానికి పూర్వ వైభవం: గుమ్మడి

నాటక అకాడమీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తనకు చైర్మన్‌గా రెండోసారి పదవి ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మొదటిసారి కూడా ఇదే రోజున.. డిసెంబర్ 4నే ప్రమాణ స్వీకారం చేశానని, మళ్లీ రెండోసారి కూడా అదే రోజు ప్రమాణ స్వీకారం చేయడం గొప్పగా ఉందన్నారు. పూర్వం పొలం పనులు ముగిసిన తరువాత పంట విరామ కాలంలో ప్రజలందరూ ఆటలు, పాటలు, నాటకాలతో కాలక్షేపం చేసేవారని గుర్తుచేశారు. మళ్లీ నాటక రంగానికి అంతటి పూర్వ వైభవం తేవడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళాకారుడు, వారి కుటుంబ సభ్యులు కూడా గర్వంగా మేము కళాకారులం అని చెప్పుకునేలా చేస్తానన్నారు. కళల ట్రైనింగ్ అకాడమీలు ఏర్పాటు చేయడంతో పాటు, వారానికి కనీసం ఒక నాటకం ప్రదర్శించేలా, తద్వారా కళాకారులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పద్మశ్రీ వచ్చిన కళాకారులను సైతం పిలిచి ఒక్క శాలువా కప్పిన దాఖలాలు లేవని ఆక్షేపించారు. ముందుగా పద్మశ్రీ ఘంటసాల పాటల కచేరీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన చైర్మన్‌ను మంత్రి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి చైర్మన్ పొడపాటి తేజస్వి, నాయకులు, కళాకారులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 7న పాఠశాలల్లో 'పెద్ద పండుగ'

- విద్యా ప్రమాణాల మెరుగుకు మహాయజ్ఞం
- రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ - టీచర్ సమావేశాలు
- బాపట్ల మున్సిపల్ హై స్కూల్‌లో జరిగే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్
- మౌలిక వసతులు, ఫలితాల ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్
- మీడియా సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్

అమరావతి (చైతన్యరథం): తల్లిదండ్రుల సహకారం, భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 45,094 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే సారి ఈ నెల 7వ తేదీన మెగా పేరెంట్ - టీచర్ మీట్ (పీటీఎం)లను నిర్వహించనున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. బాపట్ల మున్సిపల్ హై స్కూల్‌లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరవుతారన్నారు. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, సంబంధిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) సభ్యులు, దాతలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో పాత్రికేయులతో శశిధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ సూచనల మేరకు మెగా పేరెంట్-టీచర్ మీట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షించేందుకు, ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఇప్పటికే చిన్న రాష్ట్రమైన ఢిల్లీలో నిర్వహించారని, పెద్ద రాష్ట్రాల్లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహిస్తున్నామన్నారు.

### పాఠశాలలకు రేటింగ్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను పెద్ద ఎత్తున మెరుగు పర్చాలనే లక్ష్యంతో ఈ రెండు అంశాల ఆధారంగా ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్రంలో వినూత్నంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. 0 నుంచి 5 వరకు స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రతి పాఠశాలలో అమలు పరుస్తామని, ఆయా పాఠశాలలకు తొలుత ప్రకటించిన స్టార్ రేటింగ్ ఏటా క్రమంగా పెరిగే విధంగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తూ గరిష్ఠంగా 5 స్టార్ రేటింగ్‌లోకి అన్ని ప్రభుత్వ పాఠశాలలను తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని శశిధర్ తెలిపారు.

### పీటీఎంలో నిర్వహించే కార్యక్రమాలు

ఈ నెల 7వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పీటీఎంలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల్లో 35,84,621 మంది విద్యార్థులు, 71,60,000 మంది తల్లిదండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యాయులు, 50 వేలకు పైగా ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాపట్ల మున్సిపల్ హై స్కూల్‌లో జరిగే




సమావేశానికి హాజరవుతుండగా, ఇతర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, జెడ్పీ చైర్మన్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్పంచులు, తదితర ప్రజాప్రతినిధులు వారికి దగ్గరలో ఉన్న పాఠశాలలో పాల్గొంటారు. విద్యార్థుల సృజనాత్మకతకు అనుగుణంగా రూపొందించిన ప్రత్యేక ఆహ్వాన పత్రాలతో వీరందరినీ ఆహ్వానించామన్నారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుల పండుగ తరహాలో ఎటు వంటి రాజకీయ ప్రమేయం లేకుండా కేవలం తల్లిదండ్రులు, విద్యార్థులు మాత్రమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. సాధారణ ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో వినూత్నంగా రూపొందించిన స్నేహపూర్వకమైన హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని విషయాలను తల్లిదండ్రులకు ఆయా తరగతుల ఉపాధ్యాయులు వివరిస్తూ, వారితో వివరణాత్మకమైన చర్చలు జరుపుతారని శశిధర్ తెలిపారు.

సమావేశం ప్రారంభంలో తల్లులకు రంగోలి పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ వంటి వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్ఎంసీ సభ్యులు, ప్రజాప్రతినిధులతో బహిరంగ సమావేశాలు జరుగుతాయి. ప్రధానోపాధ్యాయులు పాఠశాల ప్రగతి నివేదికను చదవడంతో పాటు పాఠశాల మౌలిక వసతులు, ఫలితాల ఆధారంగా స్టార్ రేటింగ్ వివరాలను తెలియజేస్తారు. పాఠశాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలను సేకరించేందుకు ఓపెన్ హౌస్ సెషన్‌ను నిర్వహిస్తారు. ఇప్పటి వరకూ దాదాపు 900 పాఠశాల్లోని విద్యార్థులకు ఆరోగ్య కార్డులను రూపొందించామని, వాటిని కూడా ఈ సందర్భంగా పంపిణీ చేస్తారు. తల్లిదండ్రులకు సైబర్ అవగాహనపై చిన్న సెషన్ కూడా నిర్వహిస్తారు. సమావేశం ముగిసిన తరువాత కార్యక్రమంలో పాల్గొన్న వారందిరికీ పాఠశాల ఆవరణలోనే ఆ రోజు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు శశిధర్ వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు విజయరామరాజు, సర్వశిక్షా అభియాన్ ఎస్పీడీ బీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మంత్రి దోలా పుట్టినరోజు..

# ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని శుభాకాంక్షలు

ఒంగోలు (చైతన్యరథం): సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాలవీరాంజనేయ స్వామికి టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూకసాని మాట్లాడుతూ..కొండేపి నియోజకవర్గం నుంచి వరుస విజయాలతో రాజకీయాల్లో నీతి, నిజాయితీతో మంత్రి డోలా దూసుకుపోతున్నారన్నారు. గత ఐదేళ్ల అరాచక పాలనను



శాసనసభలో ఎదిరించి నిలబడిన దమ్మున్న నాయకుడు డోలా అన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్దికాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేస్తూ తనదైన మార్కుని చూపించారన్నారు. మంత్రి పదవి చేపట్టిన తరువాత 10 మంది విద్యార్థుల ఆరోగ్య నిమిత్తం తన సొంత నిధులను ఖర్చు చేసిన త్యాగశీలి అని కొనియాడారు. రాజకీయాల కు వన్నెతెచ్చిన నాయకుడు డోలా బాల వీరాంజనేయ స్వామి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

## డబ్బులు వసూలు చేసి... బోగస్ పట్టాలిచ్చారు



విజయనగరం (చైతన్యరథం): డబ్బులు వసూలు చేసి డమ్మీ పుస్తకాలు, బోగస్ పట్టాలు ఇచ్చి మోసగించారని మెంటాడ గ్రామానికి చెందిన 34 దళిత కుటుంబాలు వాపోయాయి. ఈ మేరకు కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగాయి. అనంతరం డీఆర్వోకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ జీవనా ధారంలేని తామంతా గ్రామంలో ఖాళీగాఉన్న ప్రభుత్వ భూమిని సాగుచేసుకోగా, వాటికి పట్టాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. 2020లో అప్పటి తహసీల్దార్ త్వరగా 1బిలు, పట్టాలు, పాసు పుస్తకాలు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. కొన్నాళ్ల తర్వాత తాము సాగుచేసుకుంటున్న భూవిస్తీర్ణం బట్టి తలా రూ.5 నుంచి 10వేలు ఇస్తే పట్టాలు మంజూరయ్యేలా చూస్తామని కొందరు చెప్పడంతో అప్పులు చేసి ఇచ్చామని డీఆర్వో శ్రీనివాసుమూర్తికి వివరించారు. ఈక్రమంలో సదరు వ్యక్తులు కొన్నాళ్లకు మాకు పట్టాలు, పాసు పుస్తకాలు మంజూరయ్యాయని చెప్పి 34 మందికి తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారని, వాటిపై రైతు భరోసా కూడా పొందామన్నారు.
పీఎం కిసాన్ రాకపోవడంతో ఇటీవల సచివాలయానికి వెళ్లి అడగ్గా, పాసు పుస్తకాలు, పట్టాలపై తహసీల్దార్ డిజిటల్ సంతకం లేనందున మంజూరుకాదని తేల్చి చెప్పడంతో ప్రస్తుత తహసీల్దార్ శ్రీనివాసరావును కలిసినట్లు చెప్పారు. అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం లేకుండా మంజూరుచేసిన పట్టాలుగా చెప్పినట్లు వాపోయారు. ఇచ్చిన పాసు పుస్తకాలు బోగస్‌వని తేలిందని వాపోయారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డీఆర్వోను కోరారు.

## నేడు విశాఖలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు

విశాఖ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం రాత్రి విశాఖపట్నం వస్తున్నారు. ఆయన ఆరో తేదీన నోవాటెల్‌లో జరిగే 'డీప్ టెక్నాలజీ సదస్సు-2024'లో పాల్గొంటారు. దీనిని గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నిర్వహిస్తోంది. దీనికి ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఠక్కర్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సదస్సులో ప్రసంగించిన అనంతరం చంద్రబాబునాయుడు సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ కార్యాలయానికి వెళ్లి అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం పార్టీ కార్యాలయానికి కూడా వెళతారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీఎంఆర్‌డీఏ కార్యాలయానికి వస్తున్నందున ఆ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను కమిషనర్ విశ్వనాథన్ ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రాంగణం అంతా తిరిగి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేశ్, సీఈ భవానీశంకర్, ఎస్ఈ బలరామరాజు, డీఎఫ్ఓ శివానీ తదితరులు పాల్గొన్నారు.



## ఈ ఏడాది చలి తక్కువే... వెల్లడించిన వాతావరణ శాఖ



వాతావరణ మార్పుల ప్రభావంతో ప్రస్తుతం చలి తక్కువగానే ఉంది. డిసెంబరు నెల ప్రవేశించినా అనేక ప్రాంతాల్లో ఎముకలు కొరికే చలి ఏమీ లేదు. నవంబరులో అనేక ప్రాంతాల్లో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యాయి. ఉత్తర, వాయవ్య, తూర్పు భారతంలో చలిగాలులు వీచే వాతావరణం ఏర్పడలేదు. ఇంచుమించు అటువంటి వాతావరణమే డిసెంబరు నుంచి ఫిబ్రవరి వరకూ మూడు నెలల శీతాకాలంలో కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసింది. డిసెంబరు నుంచి ఫిబ్రవరి వరకు దక్షిణ భారతంలోని కొన్ని ప్రాంతాల్లో తప్ప దేశంలో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని తెలిపింది. అంటే గజగజ వణికించే వాతావరణం తక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు వెల్లడించారు. వాతావరణంలో మార్పుల ప్రభావంతోనే చలిగాలుల తీవ్రత తగ్గిందన్నారు. అయితే పసిఫిక్ మహాసముద్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న తటస్థ పరిస్థితులు ఈ నెలాఖరు లేదా జనవరిలో 'లానినా'గా మారే అవకాశం ఉందన్న అంచనా నేపథ్యంలో జనవరిలో చలి స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని విశ్లేషించారు.

## కిశోరి వికాశంతో బాలిక భవిష్యత్తుకు పునాది

కిశోరి వికాసం కార్యక్రమం ద్వారా బాలికల బంగారు భవిష్య త్తుకు పునాది వేస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గుజరాతీపేటలోని ఐసీడీఎస్ కార్యాలయంలో కిశోరి వికాసం-2 కార్యక్రమాన్ని ఆ యన ప్రారంభించారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవి ష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ.. కిశోరి వికాసం పునః ప్రారంభం రాష్ట్రంలో ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుప రచడానికి ఓ మంచి అవకాశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛం ద, సంస్థలు, ఎన్జీవోల సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభ మైందని, 11-18 ఏళ్ల బాలికలకు విద్య ఆరోగ్య భద్రత ఆర్థిక స్వావ లంబన మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ శాంతి, పీవో శోభారాణి, టీడీపీ నాయకు లు, కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. జీవనోపాధి మెరుగుపర్చు కోవాలని రణస్థలం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో సీహెచ్ ఝాన్సీభా యి అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో కిశోరి వికాసం పునఃప్రారంభ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎడ్యుకేషన్, హెల్త్, న్యూట్రీషన్, హ్యూమన్ ట్రాఫింగ్ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ విశ్వేశ్వరరావు, ఎంఈవోలు ఎం.వాగ్దేవి, మురళీకృష్ణ, ఎస్ఐ జి.లక్ష్మణరావు, ఐసీడీ ఎస్ ఈవో బి.ఉష తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లి ల్యాండ్ పూలింగ్ అక్రమాలపై సీఐడీ

అనకాపల్లి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం హయాంలో జగనన్న కాలనీల పేరుతో జరిగిన ల్యాండ్ పూలింగ్ అక్రమాలపై సీఐడీ ఆరా తీస్తోంది. సీఐడీ అధికారి నాగేంద్ర భూపాల్ నేతృత్వంలో మూడు అధికారుల బృందాలు అనకాపల్లి, సబ్బవరం, పరవాడ తహసీల్దారు కార్యాలయాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి పలు కీలక రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. సీఐడీ అధికారుల సోదాలు రెవెన్యూ వర్గాల్లో కలకలం రేపాయి. గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీలకు ల్యాండ్ పూలింగ్ పేరుతో రైతుల నుంచి పెద్దఎత్తున భూములను సమీకరించింది. వైసీపీ ప్రభుత్వం 2021-22లో జారీ చేసిన జీవో నంబరు 72 మేరకు రెవెన్యూ అధికారులు జగనన్న కాలనీలకు ల్యాండ్ పూలింగ్ పేరుతో అనకాపల్లి మండలంలోని 11 గ్రామాల్లో సుమారు 900 ఎకరాల భూములను రైతుల నుంచి సేకరించారు. ల్యాండ్ పూలింగ్‌కు భూములను ఇచ్చిన రైతులకు అసైన్డ్ భూమి అయితే ఎకరాకు 18 సెంట్లు, ఆక్రమిత భూమి అయితే ఎకరాకు తొమ్మిది సెంట్లు చొప్పుడే వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేసిన ప్లాట్‌లను కేటాయించారు. జిల్లాకు చెందిన ఒక మంత్రి అండదండలతో కొంతమంది వైసీపీ నాయకులు బినామీ పేర్లతో ల్యాండ్ పూలింగ్‌లో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడినట్టు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. వాస్తవానికి ప్రభుత్వం భూములు తీసుకోకపోయినా.. కొన్ని గ్రామాల్లో వైసీపీ నేతలు బినామీ పేర్లతో తమ భూములు ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చినట్టు రికార్డుల్లో చూపి వీఎంఆర్‌డీఏ ప్లాట్‌లు పొందినట్టు తెలిసింది. అనకాపల్లి మండలం కోడూరు, కుంచంగి, వేట జంగాలపాలెం, మామిడిపాలెం గ్రామాల్లో ఈ తరహాలో వీఎంఆర్‌డీఏ ప్లాట్లు చేజిక్కించుకున్నట్టు సమాచారం.

అనకాపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులను... నాడు జిల్లాకు చెందిన ఒక మంత్రి అనుచరులు బెదిరించి భూములు లాక్కున్నారు. అదే విధంగా డి.పట్టా భూములను తక్కువ ధరకు రైతులతో అగ్రిమెంట్‌లు రాయించుకొని ల్యాండ్‌పూలింగ్ రికార్డుల్లో తమ పేర్లను నమోదు చేయించుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. ల్యాండ్ పూలింగ్ అక్రమాల వ్యవహారంలో కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు, వైసీపీ నాయకులు సహకారం అందించారు.

ల్యాండ్ పూలింగ్ మాటున వైసీపీ నాయకులు పాల్పడిన అక్రమాలపై విచారణ జరిపించాలని అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సార్వత్రిక ఎన్నికల ముందు అప్పటి డీజీపీకి ఫిర్యాదు చేశారు. అయితే అప్పుడు వైసీపీ అధికారంలో వుండడంతో ఎటువంటి విచారణ చేపట్టకుండా ఫిర్యాదును నాటి పాలకులు తొక్కిపెట్టేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనకాపల్లి, సబ్బవరం, పరవాడ మండలాల్లో ల్యాండ్ పూలింగ్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేశ్ కూడా ల్యాండ్ పూలింగ్ అక్రమాలపై విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ల్యాండ్ పూలింగ్ అక్రమాలపై విచారణ చేపట్టాలని ఇటీవల జనసేన, టీడీపీ నాయకులు కోరడంతో కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించింది.

## విశాఖలో ఆహార భద్రతాధికారుల విస్తృత తనిఖీలు

విశాఖ (చైతన్యరథం): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విశాఖ జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీవిజి నందాజి ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారి జీవి అప్పారావు బుధవారం పలు హోటల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు కొన్ని ఆహార పదార్థాల నమూనాలను సేకరించి వాటి నాణ్యతను పరీక్షించేందుకు ల్యాబ్‌కి పంపించారు. అనంతరం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నందాజి మాట్లాడుతూ హోటల్లో కొన్ని ఆహారం నాణ్యత బాగులేదని కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కి ఫిర్యాదు వెళ్లనందున తాము తనిఖీకి వచ్చామని, తాము సేకరించిన ఆహార నమూనాల్లో ఏమైనా కల్తీ కానీ లేదా నాణ్యతా లోపం కానీ ఉంటే తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇదిలా ఉండగా హోటల్ యాజమాన్యం మాట్లాడుతూ.. తమ హోటల్లో వినియోగ దారులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలోనూ, స్వచ్ఛత విషయంలోనూ ఎటువంటి రాజీ పడబోమని ఆయన పేర్కొన్నారు. తమ వ్యాపారం వినియోగదారుల నమ్మకం మీద ఆధారపడి ఉందని దీన్ని తాము సదా గుర్తుంచుకుని నాణ్యత, పరిశుభ్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు.



# విశాఖ డెయిరీలో అక్రమాల వెలికితీత



అమరావతి (చైతన్యరథం): పాడి రైతుల నడ్డి విరుస్తూ, సహకార డెయిరీని సొంత కంపెనీగా మార్చుకుని అవకతవకలు, అక్రమాలకు పాల్పడి, అప్పటివరకు రూ. వేలకోట్ల టర్నోవర్తో లాభాల్లో నడిచిన విశాఖ డెయిరీని నష్టాల్లోకి తేవడంపై నిగ్గుతేల్చేందుకు శాసనసభా సంఘం సిద్ధమైంది. రైతులకు జరుగుతున్న నష్టం, డెయిరీలో ఉద్యోగులకు వేతనాలు అందని పరిస్థితిపై మంగళవారం అసెంబ్లీ ఆవరణలో జరిగిన ఈ సభాసంఘం తొలి భేటీలో ప్రాథమికంగా చర్చించారు. సహకార, కంపెనీల చట్టంపై అవగాహన ఉన్న నిపుణుడు ఒకరిని, ఒక ఆడిటర్ను సంఘానికి అనుబంధంగా నియమించుకోవాలని నిర్ణయించారు. 'విశాఖ డెయిరీ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా, పాడి రైతుల ప్రయోజనాలను కాపాడేలా... మరోవైపు డెయిరీ యాజమాన్యం చేసిన అక్రమాలను నిగ్గుతేల్చడం.. బాధ్యులపై తగిన చర్యలకు శాసనసభకు సిఫార్సు చేయడమే సభాసంఘం లక్ష్యం' అని సమావేశానంతరం సంఘం ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ, సభ్యుడు పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నెల 9న ఉదయం విశాఖ డెయిరీ ప్లాంట్ను పరిశీలించి అక్కడ ఉద్యోగులు, కార్మికుల ఇబ్బందులను అడిగి తెలుసుకుంటారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, సహకార, కంపెనీ వ్యవహారాల అధికారులతోపాటు, డెయిరీలో ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించే అధికారులతో సమీక్ష ఉంటుంది. తర్వాత రోజుల్లో ఉమ్మడి విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటన, ఎక్కడికక్కడ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

# నేడే టీచర్స్ ఎమ్మెల్సీ పోరు





రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయ నియోజకవర్గం శాసనమండలి(ఎమ్మెల్సీ) ఎన్నికల పోలింగ్ గురువారం జరగనుంది. గత ఎన్నికల్లో యూటీ ఎఫ్ తరపున గెలిచిన షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరగనున్నాయి. ఐదుగురు అభ్యర్థులు స్వతంత్రంగా బరిలో ఉండడంతో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. యూటీ ఎఫ్ నేత బొర్రా గోపీమూర్తి, గంధం నారాయణ రావు, డా.కవల నాగేశ్వరరావు, పులుగు దీపక్, నామన వెంకట లక్ష్మి(విళ్ల లక్ష్మి) పోటీ పడుతున్నారు. ప్రధాన పోటీ ఇద్దరి మధ్యే ఉంటుందని పరిశీలకులు అంచనా. ఇంత వరకూ హోరా హోరీగా సాగిన ప్రచారం మంగళవారం సాయంత్రం 4 గంటలతో ముగిసింది. ఆరు జిల్లాల పరిధిలో 116 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 16,737 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కాకినాడ జిల్లాలో 3418 మంది, తూర్పుగోదావరి జిల్లాలో 2990, డాక్టరు బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 3296, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 637, పశ్చిమగోదావరి జిల్లాలో 3729, ఏలూరు జిల్లాలో 2667 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను సురక్షి తంగా కాకినాడ జేఎన్‌టీయూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించనున్నారు. ఈనెల 9వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను వెల్లడిస్తారు. ఈ నెల 12వ తేదీతో ఎన్నికల కోడ్ ముగుస్తుంది. ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు పీవోలు, ఏపీ వోలు, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టార్ అధికారులు, ఇతర సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బుధ, గురువారాలు 144 సెక్షన్ అమల్లోకి తెచ్చారు. తూర్పు గోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు డీఆర్వో సీతారామ మూర్తి తెలిపారు. ఆర్ట్స్ కళాశాల వద్ద పోలింగ్ సామగ్రి అందిస్తామన్నారు.

# రూ.78 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు నెలల్లోనే నర్సీపట్నం నియోజకర్గానికి రూ.78 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేయిస్తున్నామని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చెప్పారు. తుని-నర్సీపట్నం మార్గంలో నాతవరం మండలం శృంగవరం నుంచి గన్నవరం మెట్ట వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు మన్యపురట్ల జంక్షన్ వద్ద ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రూ.14 కోట్ల న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో చేపట్టనున్న పనుల్లో భాగంగా పదిచోట్ల కల్వర్టులు, మూడుచోట్ల మైనర్ వంతెనలు నిర్మిస్తారని చెప్పారు. ఈ పనులు పూర్తయితే నర్సీపట్నం- తుని మధ్య రవాణా సదుపాయం మెరుగుపడుతుందని అన్నారు. మన్యపురట్ల జంక్షన్ నుంచి మన్యపురట్ల గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.90 లక్షలు మంజూరు చేశామని ఆయన తెలిపారు. నాతవరం మండలంలో ప్రతి పంచాయతీలో శ్మశానవాటికల అభివృద్ధి పనులకు రూ.10 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నట్టు అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. తాండవ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకానికి త్వరలో రూ.2,400 కోట్లు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణ, తెలుగుదేశం నాయకులు కరక సత్యనారాయణ, నందిపల్లి వెంకటరమణ, జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి రాజాన వీరసూర్యచంద్ర, కూటమి పార్టీల నాయకులు ఎన్.విజయ్‌కుమార్, సింగంపల్లి సన్యాసిదేముడు, పారుపల్లి కొండబాబు, కొంద్రు మరిడయ్య, తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్అండ్‌బీ డీఈ విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన భోజనమే లక్ష్యం : ఎమ్మెల్యే ఆరిమిల్లి



తణుకు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు నాణ్యతగా అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. స్థానిక సొసైటీ రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్‌లో వంటకాలను, భోజనాలు చేసే వారితో మాట్లాడి పలు విషయాలను తెలుసుకున్నారు.
క్యాంటీన్‌లో పేద, బడుగు వర్గాలు, ఇతర ప్రాంతాల నుంచి తణుకు వచ్చి హెూటల్‌లో తినలేని వారికి ఉపయోగకరంగా ఉందన్నారు. ప్రతిరోజు క్యాంటీన్‌లో 1500మంది మూడు పూటలు తింటున్నారని వివరించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు సేవలందించే వారే పోటీ చేయాలి



పి.గన్నవరం (చైతన్యరథం): రైతులకు సేవలందించే నాయకులే నీటి సంఘా ల్లో పదవులు కోసం ముందుకు రావాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో నీటి సం ఘాల ఎన్నికల నేపథ్యంలో రైతులకు, కూటమి నాయ కులకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంట కాల్వలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయ న్నారు. ప్రస్తుతం సాగునీటి సరఫరాలో భారీగా సమస్యలు పేరుకుపోయాయని, వాటిని సంబం ధిత మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే రైతులు ముందుకు రావాలన్నారు. నీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేసే వారు పేర్లు రాత పూర్వకంగా అందించాలని ఎమ్మెల్యే సూచిం చారు. నియోజకవర్గంలోని కూటమి పెద్దలతో చర్చించి అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. కాగా ఎమ్మెల్యే పిలుపుతో జనసేన పార్టీ కార్యాల యానికి భారీస్థాయిలో కూటమి నాయకులు తరలి వచ్చారు. ఆ ప్రాంతం సార్వత్రిక ఎన్నిక లను తలపించింది. కార్యక్రమంలో టీడీపీ నియో జకవర్గ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ నామన రాంబాబు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, దాసరి వీరవెంకటసత్యనారాయణ, శిరిగినీడి వెంకటే శ్వరరావు, తోలేటి సత్తిబాబు, మోల్లేటి శ్రీనివాస్, శ్రీనురాజు, సాధనాల శ్రీవెంకటసత్యనారాయణ, దొమ్మేటి సాయికృష్ణ, యర్రంశెట్టి సాయిబాబు, చొల్లంగి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయుడి అరెస్టు



ధవళేశ్వరం (చైతన్యరథం): తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన కీచక ఉపాధ్యాయుడిని మంగళవారం ధవళేశ్వరం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు సీఐ గణేష్ తెలిపారు. బొమ్మూరు గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తంగేటి సత్యనారాయణ కొంతకాలంగా విద్యార్థులను లైంగికంగా వేధిస్తున్నారనే విషయంపై మూడో తరగతి విద్యార్థిని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. సౌత్ జోన్ డీఎస్పీ భవ్యకిషోర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసిన అనంతరం పోక్సో కేసు నమోదుచేసి నిందితుడిని అరెస్టుచేసి రిమాండుకు తరలించామన్నారు.
జిల్లా కలెక్టరు ఆదేశాలతో ఇప్పటికే గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి శాఖాపరంగా విచారణ చేపట్టి ఉపాధ్యాయుడిని సస్పెండు చేశారు. ఈయన గత సెప్టెంబర్లో డిప్యూటేషన్పై రంపచోడవరం నుంచి బొమ్మూరు పాఠశాలకు వచ్చారు.

# దివ్యాంగుల్లో మనోధైర్యాన్ని నింపాలి

దివ్యాంగుల్లో మనో ధైర్యాన్ని పెంపొందించడంతో పాటు వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని అమలాపురం ఆర్డీవో కె.మాధవి తెలిపారు. వైకల్యంతో ఉన్నవారిపై చిన్నచూపు చూడకుండా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్న సూచనలతో ప్రతీ ఏటా డిసెంబరు3న అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగుల సమక్షంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో కేక్ కట్‌చేసి వారికి తినిపించారు.

# బుచ్చిరెడ్డిపాళెం పట్టణాభివృద్ధే ధ్యేయం

◆ బుచ్చి పాత మార్కెట్‌ను ఆధునీకరిస్తాం

◆ పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం

◆ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పష్టీకరణ

కోవూరు (చైతన్యరథం): బుచ్చిరెడ్డిపాళెం పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. పట్టణంలోని బెజవాడ గోపాల్ రెడ్డి నగర్‌లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారం సచివాలయాన్ని ప్రారంభించారు. బుచ్చి నగరపంచాయతీకి సంబంధించిన జెసిబి, ఫాగింగ్ మిషన్ ప్రారంభించారు. అనంతరం నగర పంచాయతీలో పనిచేసే 117 మంది పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్స్, శానిటేషన్ హెల్త్ కిట్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి మన ఆరోగ్యాన్ని పరిరక్షించే పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమన్నారు. నిత్యం అపరిశుభ్ర వాతావరణంలో పని చేసే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణలో శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

దుర్వాసన భరిస్తూ మనం వీధుల్లో పడేసే చెత్తా చెదారమంతా ఎత్తి ఊరికి దూరంగా పారేసే పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వపరంగా అందాల్సిన సౌకర్యాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని శానిటేషన్ వర్కర్స్ సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో స్థానిక కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రజలచే ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో వుండాలని, సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి నగర పంచాయితీ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మమ్మ, షాహుల్, హాజరత్తయ్య, తాళ్ల వైష్ణవి, అత్తిపల్లి శివ, టిడిపి అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు ఎం వి శేషయ్య, బత్తుల హరికృష్ణ, మండల టిడిపి నాయకులు యద్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, శివరామకృష్ణారెడ్డి, వింజం రమేష్, వింజం రామానాయుడు, తాళ్ల నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ లే అవుట్లపై తక్షణ చర్యలు తీసుకోండి:ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

అక్రమ లే అవుట్లు వేసే రియల్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఎక్స్ అఫీషియో హోదాలో బుధవారం జరిగిన బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. అభివృద్ది పనులకు సంబంధించి ప్రతిపక్ష వైసిపి కౌన్సిలర్లు లేవనెత్తిన అభ్యంతరాలపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందిస్తూ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా అజెండా కాపీతో పాటు అభివృద్ధి పనుల అంచనాల వివరాలను సభ్యులకు అందచేయాలని ఆమె కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని ఆదేశించారు.

బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశాలలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ



నిబంధనలను అతిక్రమించి వేసే లే అవుట్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ కాలువలు ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రిక్ పోల్స్‌కు ఫ్లెక్సీలు కట్టడం వల్ల యాక్సిడెంట్లు జరుగుతున్నాయని పోల్స్‌కు ఫ్లెక్సీలు కట్టకుండా నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో అవినీతిని ఉపేక్షించబోమన్నారు. అభివృద్ది పనులకు ఉద్దేశించిన 15వ ఆర్థిక సంఘం నిధులను అభివృద్ది పనులకే వినియోగించాలన్నారు. ప్రజారోగ్యం, అభివృద్ధిపై దృష్టి సారించాలని బుచ్చి నగర పంచాయతీ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచించారు.

# కుప్పం తలరాత మార్చనున్న సీఎం చంద్రబాబు

◆ ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్పష్టీకరణ



శాంతిపురం (చైతన్యరథం): రానున్న ఐదు సంవత్సరాలలో కుప్పం నియోజకవర్గ తలరాతను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చనున్నారని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ ఛైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం శాంతిపురం మండలం అబకలదొడ్డి గ్రామంలో కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాదర్బార్ మన పంచాయతీ వద్దకు-మన ముఖ్యమంత్రి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి.ఎస్‌మునిరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం అభినందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రైతులు, విద్యార్థులు, ప్రజల తలరాతలు మార్చేలా కుప్పం అభివృద్ధి ఉంటుందన్నారు. అనంతరం స్థానిక ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ ఆర్డీవో శ్రీనివాసులు తాసిల్దార్ శివయ్య ఎంపీడీవో కుమార్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యేంద్ర రమణబాబు శాంతిపురం మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ గుంజర్లపల్లి సర్పంచ్ క్లస్టర్ ఇంచార్జ్ విజయరామరెడ్డి ఉదయ్ మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుప్పం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు అనసూయ మండల అధ్యక్షురాలు శ్యామల ఉయ్యాల జయరాం రెడ్డి, కేశవులు జనసేన సమన్వయకర్త డాక్టర్ టి.వి నరేష్ అన్ని శాఖల అధికారులు, అధికారులు, టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

◆ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ స్పష్టీకరణ

గూడూరు (చైతన్యరథం): డివిజన్ పరిధిలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే విద్యుత్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేమీడియాతో మాట్లాడుతూ, గ్రామాలలో ఇళ్లపై నుండి విద్యుత్ లైన్లు వెళు తున్నాయని, కొన్ని గ్రామాలలో లైన్లు ఇబ్బందికరంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో రైతులు ఇపుడిపుడే వరి నాట్లు వేస్తున్నారని, కొంతమంది రైతులు ట్రాన్స్‌ఫార్మర్‌లు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. రైతులు ఇబ్బంది పడకుండా వారికి ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. మీకు కావలసిన ప్రతిపాదనలు తన దృష్టికి తీసుకువస్తే మంత్రికి చెప్పి మంజూరు చేయిస్తానని తెలిపారు. రైతుల సాగుకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎమ్మెల్యే తెలిపారు.

# మృతుడి కుటుంబానికి రూ.50 వేలు ఆర్థికసాయం

◆ అందించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిషోర్

గిద్దలూరు (చైతన్యరథం): గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామానికి చెందిన నున్నా సోమలింగం ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి నున్నా వసుంధరకు రూ. 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తమ పరిస్థితిని తెలుసుకుని తమకు ఆర్థిక సహాయం



అందించిన ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, రామచంద్రారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవకై మీ ఇంటికి వస్తున్నా.. ఆశీర్వదించండి

◆ టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్ఫూర్తితో గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమం ప్రారంభించానని, మీ సేవకై మీ ఇంటికి వస్తున్నా.. ఆశీర్వదించండి అంటూ టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అభ్యర్థించారు. బుధవారం రామలింగాపురం సెంటర్‌లో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గత 10 సంవత్సరాలలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాలుగుసార్లు ప్రతి ఇంటికి వచ్చారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమం ప్రారంభించానని అన్నారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా తాము నిరంతరం ప్రజల మధ్యలోనే ఉంటామన్నారు. ఆ నమ్మకంతో రూరల్ నియోజకవర్గ ప్రజలు ముచ్చటగా మూడవసారి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే తమ అజెండా అని పేర్కొన్నారు.తొలి రోజు గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమానికి వేలాదిగా విచ్చేసి తనను ఆశీర్వదించిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పేరుపేరునా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# నిరాధార ఆరోపణలు చేస్తే సహించం

◆ ఎమ్మెల్యేపై తప్పుడు కథనం ప్రసారం చేసిన ఛానల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి, (చైతన్యరథం): శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రజాసేవే పరమార్థంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఐదేళ్లలో భ్రష్టుపట్టిన వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూనే నిరంతరం అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని చెప్పారు. అయితే ఓ ఛానల్ నిర్వాహకులు ఎమ్మెల్యేపై తప్పుడు కథనం ప్రసారం చేయడంతోపాటు ఆ కథనంలో కనికట్టు ప్రదర్శించడం చూస్తుంటే వారి నిజాయితీకి అద్దం పడుతోందన్నారు. ఆ మేరకు ఆ ఛానల్ పై శ్రీకాళహస్తి పట్టణ ఒకటవ పోలీసు స్టేషన్‌లో బుధవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాజీవ్ నగర్‌లో ఆక్రమణలను తొలగిస్తే పేదల ఇళ్లను బలవంతంగా కూలదోసినట్లు, దళారులకు అడ్డుకట్టవేస్తూ ఆలయ ప్రక్షాళనకు శ్రీకారం చుడితే పారదర్శకత లేనట్లుగా ప్రచారం చేయడం చూస్తుంటే ఆ స్క్రిప్ట్ ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పకనే తెలుస్తోందన్నారు. ఈ ఛానల్‌కు గత ఐదేళ్లపాటు సాగిన అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, భూములు, ఇంటి స్థలాల ఆక్రమణల పర్వం కనిపించినట్లు లేదన్నారు. కనిపించినా సర్దుకున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయని ఆరోపించారు.

## సభ్యత్వ నమోదులో హిందూపురం పార్లమెంట్ అగ్రస్థానం

- 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 3 లక్షల 75వేల 300 మంది సభ్యత్వ నమోదు
- ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు



రాప్తాడు (చైతన్యరథం): టీడీపీ సభ్యత్వ నమోదులో హిందూపురం పార్లమెంట్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా అధ్యక్షుడు అంజినప్ప ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సన్మానించారు. వెంకటాపురంలో కేక్ కట్ చేసి అధ్యక్షుడికి నాయకులు తినిపించారు. అనంతరం టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప మాట్లాడుతూ, రాప్తాడు నుంచే సభ్యత్వ నమోదు మొదలుపెట్టామన్నారు. ఈరోజు అదే రాప్తాడు పరిధిలోనే సంబరాలు చేస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. రాప్తాడు రాష్ట్రంలో 14వ స్థానం, పార్లమెంట్ పరిధిలో 3వ స్థానంలో ఉందని పరిటాల సునీత అన్నారు. ధర్మవరం రాష్ట్రంలో 17వ స్థానం, పార్లమెంట్ పరిధిలో 5వ స్థానంలో ఉందని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇది కార్యకర్తల బాధ్యత, కష్టం వల్లనే సాధ్యమైందన్నారు. త్వరలో టాప్ ప్లేస్‌లోకి వస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## కదిరి టీడీపీ కార్యాలయంలో సంబరాలు

కదిరి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్, కదిరి నియోజకవర్గ అగ్రస్థానం లో నిలిచింది. ఈ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కార్యాలయంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో క్రియాశీలంగా పని చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులకు, టౌన్ అధ్యక్షులకు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలకు అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు మండల కన్వీనర్ రాజశేఖర్, తనకల్లు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, ఎన్.పి.కుంట మండల నాయకులు అంజినప్ప నాయుడు, రెడప్ప తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు పరిష్కారం

- 6 నుంచి రెవెన్యూ సదస్సులు
- టీడీపీ సీనియర్ నేత మంచూరు సూర్యనారాయణరెడ్డి స్పష్టీకరణ



అట్లూరు (చైతన్యరథం): గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టిన భూవివాదాల చిచ్చును పరిష్కరించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నడుం బిగించిందని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మంచూరు సూర్యనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన తరహాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఎక్కడికక్కడ అధికారులు భూసమస్యలను తెలుసుకుంటారని చెప్పారు. ఈనెల 6 నుంచి 30 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగనుండగా, మరో 30 రోజుల్లో సమస్యలకు పరిష్కారం చూపేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. డిసెంబర్ 6వ తేదీ నుంచి ప్రజా ప్రతినిధులు లాంఛనంగా రెవెన్యూ సదస్సులు ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటారని తెలిపారు. బద్వేల్ నియోజకవర్గంలోని మండలాల వారీగా గ్రామాలలో రెవెన్యూ డివిజనల్ అధికారి పర్యవేక్షిస్తారని తెలిపారు. మండల తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, ప్రజాప్రతినిధులు భూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారని తెలిపారు. గ్రామసభల నిర్వహణపై ఆయా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉందన్నారు. సమస్యలపై బాధితులు ఫిర్యాదు స్వీకరణ రసీదు ఇవ్వడంతో పాటు పరిష్కార చర్యలపై తెలుగులోనే సమాధానం ఇస్తారని చెప్పారు.

ప్రతిరోజు గ్రామసభలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. రీ సర్వేతో వచ్చిన ఇబ్బందులను అధికారుల దృష్టికి తెచ్చి సదరు బాధితులు పరిష్కరించుకునేలా కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని బద్వేల్ నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మంచూరు సూర్యనారాయణరెడ్డి కోరారు.



## ఎమ్మెల్యే శ్రావణిశ్రీ చొరవతో నీటి సరఫరా పైప్‌లైన్లకు మరమ్మతులు

శింగనమల (చైతన్యరథం): బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గౌరయ్య కొట్టాలు కాలనీలో నీటి సరఫరా పైప్ లైన్‌ల లీకేజీ గురించి ఎమ్మెల్యే శ్రావణి శ్రీకి ి ప్రజలు తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ అధికారులను పిలిచి, నీటి లీకేజీ లేకుండా, పైప్ లైన్ మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశం మేరకు అధికారులు పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టి, నీటి సరఫరాలో లీకేజీలు లేకుండా చేశారు.

## రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయండి

- అధికారులకు కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశం

కడప (చైతన్యరథం): ఈనెల 6వ తేదీ నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేటులోని పి జి ఆర్ ఎస్ సమావేశ హాలులో రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ఏర్పాట్లపై ఆర్వోలు, తాహశీల్దార్లు, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి జనవరి, 8వ తేదీ వరకు జరగనున్న రెవెన్యూ సదస్సులలో అర్జీదారుని గౌరవించి కుర్చీలో కూర్చోబెట్టి ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరించాలన్నారు. మనమందరం ప్రభుత్వ ఉద్యోగులం కనుక నిబద్ధతతో ప్రజలకు సేవలను అందించాలన్నారు. రెవిన్యూ సదస్సులలో గ్రామ స్థాయిలో ఉన్న సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలను పూర్తి స్థాయిలో నిబద్ధతతో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే ఒకరోజు ముందే సదరు గ్రామానికి వీఆర్‌ఏ, సర్వేయరు ఇంటింటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యను తెలుసుకొని రెవెన్యూ రికార్డులను తీసుకొని వెళ్లి చూపించి, నిర్ణీత దరఖాస్తు ఫారంను అందచేసి వారితో సదరు రికార్డులలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలు లేవని వారితో ధ్రువీకరించుకొని సమస్య లేదని రాతమూలకంగా నిర్ధారణతో సంతకం చేయించు కోవాలన్నారు. అలాగే రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొవాలని తెలియజేసి వారి సమస్యను అర్జీ రూపంలో ఇచ్చి ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే గ్రామంలోని ప్రజలకు తాసిల్దారు ద్వారా రెవిన్యూ సదస్సులకు ఆహ్వానం వెళ్లాలని చెప్పారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామానికి ముందు రోజే వెళ్లి గ్రామానికి సంబంధించిన పి జి ఆర్ ఎస్ అర్జీలను ఎన్ని ఉన్నాయని, ఎన్ని పరిష్కారం అయ్యాయని, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని తెలుసుకొని ఎప్పుడు పూర్తిచేస్తారని గ్రామ ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామానికి సంబంధించి సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ముందస్తుగానే తెలుసుకోవాలని అన్నారు. తెలుసుకున్న తర్వాతనే స్పష్టతతో గ్రామ సభకు వెళ్లాలని చెప్పారు. గ్రామస్తులు అడిగిన సమస్యను స్పష్టతతో సమాధానం ఇవ్వాలని అన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అందుకు సంబంధించిన సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుకు సంబంధిత అధికారులు కచ్చితంగా హాజరు కావాలని, సభలో వచ్చిన అర్జీలను నమోదు చేసుకోవడానికి పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలని, సంబంధిత సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రెవెన్యూకు సంబంధించిన అన్ని రికార్డులు, డాక్యుమెంట్లు, కంప్యూటర్లు తదితరాలను ఉంచుకోవాలని చెప్పారు. ముఖ్యంగా వచ్చిన అర్జీదారున్ని నిలబెట్టకుండా కుర్చీలో గౌరవంగా కూర్చోబెట్టి, ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరించి సమస్యను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులమని ప్రజలకు సేవలు చేయాలని, ప్రతి అర్జీదారునికి గౌరవాన్ని ఇచ్చి అర్జీదారుని అర్జీని పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్జీదారుని అర్జీని పరిష్కరించే బాధ్యత మనదేనని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల సమస్యలను పరిష్కరించే మంచి సువర్ణ అవకాశమని అధికారులు చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సు జరిగే గ్రామంపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో అధికారులు ప్రోటోకాల్ పాటించాలని, ప్రజా ప్రతినిధులను, రైతు సంఘాల నాయకులను ఆహ్వానించాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల కార్యక్రమం అనంతరం మరుసటిరోజు అర్జీదారుని ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకోవాలని, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలని అర్జీదారులతో సెల్ఫీ ఫోటో తీసుకోవాలని అన్నారు. తొలుత రెవెన్యూ సదస్సులపై కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఆర్వోలు, తాహశీల్దార్లు,ె ంవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






రొళ్ళ మండల కేంద్రంలోని లక్ష్మీ ప్యాలెస్‌లో శ్రీ చక్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, మండల కన్వీనర్లు దాసిరెడ్డి, లక్ష్మీనారాయణ, గురుమూర్తిస్వామి, కార్యదర్శి ఈరన్న, క్లస్టర్ ఇన్‌చార్జ్ భరత్, కృష్ణమూర్తి, రామకృష్ణ, శ్రీచక్ర హాస్పిటల్ డాక్టర్ వర్మ, డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటుకు రెడీ!

◆ గవర్నర్‌ను కలిసిన 'మహాయుతి' నేతలు

◆ బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా దేవేంద్ర ఫడ్నవిస్



ముంబై: మహారాష్ట్రలో 'మహాయుతి' కూటమి కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఎన్నికైన దేవేంద్ర ఫడ్నవిస్ కూటమి భాగస్వాములైన ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌తో కలిసి గవర్నర్ రాధాకృష్ణన్‌ను రాజ్‌భవన్‌లో బుధవారం మధ్యాహ్నం కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు.

దీనికి ముందు, బుధవారం ఉదయం విధాన్ భవన్‌లో జరిగిన మహారాష్ట్ర బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతగా దేవేంద్ర ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను గుజరాత్ మాజీ మంత్రి, బీజేపీ కేంద్ర పరిశీలకులు విజయ్ రూపాని అధికారికంగా ప్రకటించారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కూడా కేంద్ర పరిశీలకులుగా హాజరయ్యారు. బీజేపీ ఎల్పీ నేతగా ఫడ్నవిస్ ఎన్నికతో మూడోసారి ముఖ్యమంత్రిగా ఆయన పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగగమైంది. గురువారంనాడు ముంబైలోని ఆజాద్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేస్తారని బీజేపీ వర్గాల సమాచారం.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరుగగా, ఫలితాలు నవంబర్ 23న వెలువడ్డాయి. 'మహాయుతి' కూటమి అత్యధిక సీట్లతో ఘనవిజయం సాధించింది. కూటమిలోని ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 132 సీట్లతో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. దీంతో ఈసారి సీఎం పదవిని తమ పార్టీనే చేపట్టాలని, తద్వారా మహారాష్ట్రలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. బీజేపీ పెద్దల నిర్ణయానికి కట్టుబడి ఉంటామని షిండే ప్రకటించడంతో ప్రభుత్వం ఏర్పాటులో తలెత్తిన ప్రతిష్టంభనకు తెరపడింది.

### కొలువుదీరనున్న మహా ప్రభుత్వం
### సీఎం అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ..

మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ముంబైలో బుధవారం జరిగిన బీజేపీ శాసనసభ సమావేశంలో సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ పేరును ఖరారు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీలోని మీటింగ్ హాల్‌లో జరిగిన బీజేపీ కోర్ గ్రూప్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలు వెల్లడై పది రోజులు గడుస్తున్నా.. సీఎం ప్రమాణ స్వీకారం జరగలేదు. మహాయుతి కూటమికి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ వచ్చినా.. సీఎంగా ఎవరు ఉండాలనే విషయంలో మూడు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఆలస్యమైందనే ప్రచారం జరిగింది. ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీ సీఎం పదవి డిమాండ్ చేయకపోయినా, శివసేన (షిండే) పార్టీ మాత్రం తమకు ముఖ్యమంత్రి పదవి కావాలని చివరి వరకు డిమాండ్ చేస్తూ వచ్చింది. సీఎం పదవి ఇవ్వకపోతే తాము కోరుకున్న మంత్రిత్వ శాఖలను ఇవ్వాలని అడిగినప్పటికీ బీజేపీ షిండే డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించలేనట్లు తెలుస్తోంది.

ఎట్టకేలకు బీజేపీ అధిష్టానం రంగంలోకి దిగి షిండేను శాంతింపజేసినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు సన్నహాలు జరుగుతున్నాయి. డిసెంబర్ ఐదో తేదీ గురువారం సీఎంతో పాటు ఇద్దరు డిప్యూటీ సీఎంలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సీఎంగా బీజేపీకి చెందిన వ్యక్తి ఉండనున్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణం చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో బీజేపీ శాసనసభ పక్ష నేతగా దేవేంద్ర ఫడ్నవీస్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేల ఏకాభిప్రాయంతో సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ పేరును ప్రకటించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఇద్దరు పరిశీలకులు నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ సమక్షంలో సీఎంను ఖరారు చేశారు. గురువారం మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ప్రమాణం చేయనున్నారు.

### ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : దేవేంద్ర ఫడ్నవీస్

తనను మహారాష్ట్ర బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ ఎమ్మెల్యేలు అందరికీ ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కృతజ్ఞతలు తెలిపారు. 'నన్ను ఏకగ్రీవంగా శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. కేంద్ర పరిశీలకులు విజయ్‌రూపానీ, నిర్మలా సీతారామన్‌లకు కూడా కృతజ్ఞతలు' అని ఫడ్నవీస్ చెప్పారు.

ఈసారి మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు చారిత్రాత్మక ఎన్నికలని, ఈ ఎన్నికల ద్వారా 'ఏక్ హై తో సేఫ్ హై' ఆదేవిధంగా 'మోదీ హై తో ముమ్కిన్ హై' అనే విషయం రుజువైందని ఫడ్నవీస్ వ్యాఖ్యానించారు. దేశంలో తమ విజయాల పరంపర పునఃప్రారంభమైందని ఆయన చెప్పారు. ఇంతకుముందు హర్యానాలో, ఇప్పుడు మహారాష్ట్రలో బీజేపీ ఘన విజయాలు సాధించిందని అన్నారు.

మహారాష్ట్ర ఓటర్లు బీజేపీకి కనీవినీ ఎరుగని విజయాన్ని అందించారని, వారందరికీ తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని ఫడ్నవీస్ తెలిపారు. మహారాష్ట్ర కేర్ టేకర్ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌లకు కూడా ఫడ్నవీస్ కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన ఫడ్నవీస్ రేపు మహారాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది.

# గూండా యాక్ట్ కఠినం

◆ సుప్రీంకోర్టు వ్యాఖ్యలు!



న్యూఢిల్లీ: గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు.

ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలో కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.



## పూరీ జగన్నాథుడి సేవలో రాష్ట్రపతి ముర్ము

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశా రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పూరీలోని ప్రఖ్యాత జగన్నాథ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు, ఒడిశా సీఎం మోహన్ చరణ్‌తో కలిసి ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో రాష్ట్రపతి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు ముర్మును శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## 60 ఏళ్లకే ఉద్యోగుల పదవీ విరమణ

◆ లోక్‌సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సులో మార్పులు జరగబోతున్నాయని ఊహాగానాలు వెలువడుతున్న వేళ.. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సుపై కేంద్రం స్పష్టతనిచ్చింది. ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన ఏదీ తమవద్ద లేదని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. బుధవారం లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో మంత్రి ఈ విషయాన్ని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లుగా ఉంది. యువతకు ఉపాధి కల్పించే విధానాలు, కార్యక్రమాలను రూపొందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడ భర్తీ చేయాలని సంబంధిత శాఖలు, విభాగాలను ఆదేశిస్తున్నట్లు చెప్పారు.

రోజ్‌గార్ మేళాల ద్వారా అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి సంస్థలు, విద్య, ఆరోగ్య రంగాల్లోని సంస్థల్లో మిషన్ మోడ్‌లో ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## శశిథరూర్ ఒడిలో సేదతీరిన కోతి!



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ శశి థరూర్ అసాధారణ అనుభూతిని పొందారు. బుధవారం ఉదయం గార్డెన్‌లో కూర్చొన్న ఆయన ఒడిలోకి ఒక కోతి చేరింది. సిబ్బంది ఇచ్చిన అరటిపండ్లు తింది. ఆ తర్వాత శశి థరూర్ ఒడిలో ఆ కోతి సేదతీరింది. ఈ ఫొటోలను సోషల్ మీడియాలో ఆయన పోస్ట్ చేశారు. ఈ అసాధారణ అనుభూతిని ఎక్స్‌లో పంచుకున్నారు. 'ఈరోజు ఒక అసాధారణ అనుభవం కలిగింది. ఉదయం నేను గార్డెన్‌లో కూర్చొని వార్తాపత్రికలు చదువుతున్నా. ఒక కోతి నేరుగా నా వద్దకు వచ్చింది. నా ఒడిలో కూర్చొంది. రెండు అరటిపండ్లు ఇవ్వగా చాలా ఆకలితో తింది. నన్ను కౌగిలించుకుని నా ఛాతిపై తల ఆనించి నిద్రపోయింది. నేను మెల్లగా పైకి లేవగా కిందకు దూకి అక్కడి నుంచి వెళ్లిపోయింది' అని పేర్కొన్నారు.

కాగా, వన్యప్రాణుల పట్ల గౌరవం మనలో పాతుకుపోయిందని శశి థరూర్ తెలిపారు. అయితే ఆ కోతి కరుస్తుందేమోనని తాను కొంచెం ఆందోళన చెందినట్లు చెప్పారు. కాస్త ప్రశాంతంగా ఉండి దాని చర్యలను గమనించినట్లు వెల్లడించారు. 'ఆ కోతి నుంచి ఎలాంటి ప్రమాదం లేదన్న నమ్మకం కలిగింది. సౌమ్యంగా ఈ అనుభూతి కలిగినందుకు నేను సంతోషిస్తున్నా' అని పేర్కొన్నారు.